WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, అక్టోబర్ 20, 2024 | సంపుటి - 21 | సంచిక 32 | వెల - 7 | పేజీలు - 12
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

### జాతీయ మహిళా కమిషన్
## పునర్వ్యవస్థీకరణ

- కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్
- ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్
- మూడేళ్లపాటు పదవిలో కొనసాగేలా ఉత్తర్వులు

వివరాలు 2లో..




### రేవంత్ సర్కార్‌కు
## బండి అండ
### ప్రభుత్వాన్ని కాపాడేందుకు తంటాలు



- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు
- మద్యం ధరలపై ధ్యాస తప్ప రేవంత్‌కు మరోటి లేదని ఎద్దేవా

**హైదరాబాద్,అక్టోబర్19(నినాదం):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ముఖ్యమంత్రి సీటు నుంచి రేవంత్ రెడ్డిని దించేందుకు కాంగ్రెస్ మంత్రులే కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు.

02

### కెటిఆర్.. ఎక్కువగా
## అరవకు
### కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే



- ఫోన్ ట్యాపింగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ నిజమా కాదా?
- రేవంత్.. నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి
- గట్టిగా హెచ్చరించిన బండి సంజయ్

**హైదరాబాద్,అక్టోబర్19(నినాదం):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో..

### మహిళను ఆటోలో ఎక్కించుకొని అత్యాచారం
#### నిజామాబాద్ జిల్లాలో దారుణం

**నిజామాబాద్, నినాదం:** నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళపై నలుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆటోలో మహిళను ఎక్కించుకుని తీసుకెళ్లి వారు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. శనివారం ఉదయం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఒంటరిగా ఉన్న మహిళను పలువురు వ్యక్తులు ఆటోలో నిజామాబాద్ బస్టాండ్ వద్ద ఎక్కించుకున్నారు.

2లో..

### అంగట్లో సరుకులా
## సదరం సర్టిఫికెట్లు
### యధేచ్ఛగా అనర్హులకు ఆసరా?

- ప్రభుత్వ సొమ్ము స్వాహా చేస్తున్న అనర్హులు
- అర్హులకు అందని ద్రాక్షలా పింఛన్
- కలెక్టర్ విచారణ జరిపితే నకిలీ వికలాంగుల గుట్టు రట్టు..

02



**జమ్మికుంట, అక్టోబర్ 18(నినాదం):**

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వికలాంగులకు అందించే ఆసరా పింఛన్లు అర్హుల కంటే అనర్హులకే ఎక్కువగా అందుతున్నాయి.? ప్రభుత్వం వికలాంగులను గుర్తించి వారి బాగోగుల కోసం వికలాంగులకు ఆసరా పింఛన్లు అందిస్తూ వారికి ఆసరాగా ప్రభుత్వం ఉంటుంది. దీనిని ఆసరాగా చేసుకున్న కొంతమంది అనర్హులు నకిలీ సదరం సర్టిఫికెట్లు సంపాదించి ప్రభుత్వం నుండి ప్రతినెల ఆసరా పించను తీసుకుంటున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో 1800 మంది వికలాంగులు ఆసరా పించను పొందుతున్నారు. మండల పరిధిలో 853 మంది వికలాంగుల పింఛను అందుకుంటున్నారు. ఒక్క జమ్మికుంట పట్టణ, మండల పరిధిలో2653 మంది వికలాంగుల పింఛను అందుకుంటున్నారు.

### కెసిఆర్ కుటుంబానిది
## దోపిడీ చరిత్ర



**హైదరాబాద్, అక్టోబర్19(నినాదం):**

తెలంగాణను దోపిడీ చేసిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు.

### రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడకండి

- నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న విపక్షాలు
- వారి హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదు
- ఇప్పుడేమో ఆందోళనతో అడ్డం పడుతున్నారు
- మీకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టీకరణ

గ్రూప్-1 పరీక్షలు యధాతథంగా సాగతాయి

- త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది
- హైడ్రా ఆక్రమణ దారుల్లో అంకుశంలా పనిచేస్తోంది
- రాజీవ్ సద్భావనా యాత్రలో సీఎం రేవంత్ నిప్పులు

2లో..

### వాటర్ బాటిళ్లు, నోట్‌బుక్స్‌పై
## తగ్గనున్న జిఎస్టీ

- జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ
- సీనియర్ సిటీజన్ల బీమా పాలసీలపై జిఎస్టీ మినహాయింపుపై చర్చ




**న్యూఢిల్లీ,అక్టోబర్ 19(నినాదం):**

జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించాలని నిర్ణయించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్స్ వంటి వస్తువులు ఈ జాబితాలో ఉన్నాయి. అదే సమయంలో ఖరీదైన షూస్, చేతి వాచీలపై పన్ను పెంచాలని ప్రతిపాదించనుంది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ ఉప సంఘం భేటీలో దీనిపై చర్చ జరిగింది. దీనివల్ల రూ.22వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరనుంది. ప్రస్తుతం 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాటిల్‌పై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నారు.

▸▸తరువాయి2లో..

### మోడీ విధానాలే కాంగ్రెస్‌కు రక్ష

- పార్లమెంట్ ఎన్నికల నుంచి గుణపాఠం నేర్వని బిజెపి
- ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు

### విద్యుత్ ఛార్జీల నియంత్రణ ఏదీ

ట్రూ అప్ ఛార్జీలపై పొంతన లేని ప్రకటనలు

### తీరు మార్చుకోని కెనడా ప్రభుత్వం

నిస్సిగ్గుగా దౌత్యవేత్తలపై నిఘా

వివరాలు 4లో..



### నిర్మాణరంగంలో హైదరాబాద్
## అగ్రగామిగా నిలవాలి
### ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,అక్టోబర్19(నినాదం):**

నిర్మాణ రంగంలో హైదరాబాద్ నగరం దేశంలోని అన్ని నగరాలతో పోటీ పడి అగ్రగామిగా నిలుస్తుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. శనివారం నాడు ఆయన సీనియర్ కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావుతో కలిసి కొంపల్లిలోని ఆస్పేసియస్ కన్వెన్షన్ సెంటర్లో రూఫ్ అండ్ ఫ్లోర్ ప్రాపర్టీ ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం బిల్డర్లు, రియల్ డెవలపర్లతో మాట్లాడారు. హైడ్రా గురించి రెచ్చగొట్టేవారి మాటలు విని ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా ఆయన నిర్మాణ సంస్థల ప్రతినిధులతో అన్నారు.

▸▸తరువాయి2లో..

### బంజారాహిల్స్‌లో పబ్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు
#### 42 మంది మహిళలతో సహా 140 మంది అరెస్ట్

**హైదరాబాద్, నినాదం:** బంజారాహిల్స్‌లో ఓ పబ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించారు. టాస్ పబ్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా యువతులతో నిర్వాహకులు నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు.టాస్ పబ్‌పై వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 42 మంది మహిళలతో సహా 140 మందిని అరెస్ట్ చేశారు. అశ్లీల నృత్య ప్రదర్శనలతోపాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. పబ్ నిర్వాహకులు, క్యాషియర్, డీజే ఆపరేటర్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు తదుపరి విచారణ కోసం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మగ కస్టమర్లను ప్రలోభపెట్టి లాభాలు ఆర్జించేందుకు.. వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలను పబ్ నిర్వాహకులు రప్పించినట్లు పోలీసులు తెలిపారు.



## అమరావతి చరిత్రను తిరగ రాస్తున్నాం



5లో..

- రాజధాని కలను సాకారం చేస్తున్నాం
- అమరావతిలో రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం
- సిఆర్‌డిఏ పనులను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

## అంగట్లో సరుకులా సదరం సర్టిఫికెట్లు

ఇంతవరకు బాగానే ఉంది కానీ ఈ 2653 మందులో ఎంతమంది అనర్హులు ఉన్నారో ఒక్కసారి అధికారులు విచారణ జరిపిస్తే విస్తుపోయే నిజాలు బయటికి వస్తాయి. నిజమైన వికలాంగులు ఆసరా పింఛను కొరకు మీసేవ చుట్టూ కరీంనగర్ ప్రభుత్వ హాస్పటల్ చుట్టూ తిరుగుతూ సదరం సర్టిఫికెట్ కొరకు నాన తంటాలు పడుతున్నారు. కానీ అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న కొంతమంది ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ ఆసరా పేరుతో అన్యాయంగా పింఛను తీసుకొని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. కొంతమంది రన్నింగ్ పోటీ పెడితే ప్రథమ స్థానంలో నిలబడే వ్యక్తి తనకు కాళ్లు పనిచేస్తలేవని ఆసరా పింఛను తీసుకొని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. మరి కొంతమంది చీమ చెట్టుకు మన్న వినబడే వినికిడి సామర్థ్యం ఉన్న వ్యక్తులు తాము చెవిటి వారం అని చెప్పి ప్రతినెల ఆసరా పింఛన్లు తీసుకొని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ఒక మండల పరిధిలోనే వందల మంది అనర్హులు ఆసరా పింఛను పొందుతుంటే నియోజకవర్గ పరిధిలో ఎంతమంది ఉండాలి జిల్లా పరిధిలో ఇంకెంత మంది ఆసరా పింఛను తీసుకుంటున్న వారు ఉన్నారో అధికారులు ఒక్క సారీ ఆలోచించి వీరిపై చర్యలు తీసుకోవాలని అర్హులైన వికలాంగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారకుండా పైసలు ఇస్తే ఏ పనైనా చేస్తామని అందుకు నిదర్శనమే ఈ నకిలీ సదరం సర్టిఫికెట్ల దందా నడుస్తుంది. ఏ గ్రామంలోనైతే వికలాంగ పింఛన్లు తీసుకుంటున్నారో వారిని పిలిచి పరీక్షిస్తే విస్తు పోయే నిజాలు బయటికి వస్తాయి. 55 సంవత్సరాలు నిండిన వృద్ధులు ఎంతోమంది ఆసరా పెన్షన్లు రాక ప్రభుత్వ ఇస్తుందని ఎదురుచూస్తున్నారు. ఇలాంటి నకిలీ పింఛన్లు తీసుకుంటున్న వ్యక్తులను గుర్తించి వారి నుండి గతంలో తీసుకున్న పింఛను సొమ్ము రికవరీ తో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసిన ఆర్థికంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ సొమ్ము పుణ్యానికి వస్తుందని అక్రమంగా సదరం సర్టిఫికెట్ సంపాదించి పింఛను పొందుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతినెల ప్రభుత్వ సొమ్మును పందికొక్కుల్ల అన్యాయంగా తింటున్న నకిలీ వికలాంగులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని మండల పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఎంతోమంది అర్హులైన వికలాంగులు వయోవృద్ధులు పింఛను రాక ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. అనహర్హులైన వారి పింఛన్లను తీసివేసి అర్హులైన వారిని గుర్తించి పింఛన్లు అందిస్తే వారు జీవితాంతం ప్రభుత్వానికి రుణపడి ఉంటారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై వెంటనే స్పందించి విచారణ జరిపించి అర్హులైన వికలాంగులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కెటిఆర్.. ఎక్కువగా అరవకు

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ' కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్ దోషులు. ఎందుకు మిమల్ని సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా?. రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి. మేము కూడా కేంద్రం తరుపున సీబీఐని రిక్వెస్ట్ చేస్తాం. అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బయటపడుతుంది. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినదే. కేటీఆర్ అహంకారమే ఆ పార్టీని ఈ దుస్థితికి తెచ్చింది. నీ అహంకారపూరిత మాటల వల్లే మీ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే రకంగా మాట్లాడుతున్నావు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కానే కాదు. దోస్తులమైతే ఫోన్లలో మాట్లాడుకుంటాం. మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వం. అసలు దోస్తానా కేసీఆర్, కాంగ్రెస్ కే ఉంది అంటూ వ్యాఖ్యానించారు. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డబ్బు సహాయం చేసింది కేసీఆరే. డబ్బు సంచులతో ఢల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చింది వాస్తవం కాదా?. మీ రెండు పార్టీల మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు ముందుకు సాగడం లేదు. ఈ కేసులో కేసీఆర్ ఆదేశాల మేరకే అధికారులు ట్యాపింగ్ చేసినట్లు క్లియర్‌గా రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు ప్రకారం కనీసం ఆయనకు 41సీఆర్పీసీ నోటీసూ ఎందుకు ఇవ్వడం లేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. మీ మధ్యలో స్నేహం లేకపోతే కేసును సీబీఐకి అప్పగించండి. సీబీఐ ద్వారా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయి' అన్నారు.

## రేంవత్ సర్కార్‌కు బండి అండ

వారు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని.. మూసీ, హైడ్రా, గ్రూప్- 1 విషయంలో సీఎం రేవంత్ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టపోతారని హెచ్చరించారు. హైడ్రా, గ్రూప్-1 పరీక్షల ఆందోళలను మంత్రులు తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బండి సంజయ్ తపిస్తున్నారని, తెలంగాణలో ఉన్నది బీజేపీ అనుబంధ ప్రభుత్వంలా కనిపిస్తోందంటూ కేటీఆర్ చురకలు అంటిస్తూ ట్వీట్ చేశారు. ఇకపోతే తెలంగాణ ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు లేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. మందుపై ఉన్న ధ్యాస మంచి బోధన, మందుబిళ్లలు, మూసీ బాధితులు, మంచినీళ్లపై లేదన్నారు. అలాగే పింఛన్ల పెంపుపై సీఎంకు శ్రద్ధ లేదన్నారు. ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతు భరోసా పెంపుపై లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డగోలుగా ధరలు పెంచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పెంచుకో – దంచుకో – పంచుకో అన్న చందంగా ఉందని విమర్శించారు. నేడు మద్యం ధరల పెంచారని, రేపు ఏం పెంచుతారో, ఎంతెంత వసూలు చేస్తారో చూడాలంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శించారు.

## జాతీయ మహిళా కమిషన్ పునర్వ్యవస్థీకరణ

**న్యూఢిల్లీ,అక్టోబర్ 19(నినాదం):**
జాతీయ మహిళా కమిషన్ కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్ ను కేంద్ర ప్రభుత్వం శనివారంనాడు నియమించింది. నేషనల్ కమిషన్ ఫర్ ఉమన్ యాక్ట్-1990లోని సెక్షన్ 3 కింద ఈ నియామకం జరిపినట్టు ఒక నోటిఫికేషన్‌లో కేంద్రం తెలిపింది. ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్‌గా మూడేళ్లు పాటు ఆమె ఈ పదవిలో ఉంటారు. రహాట్కార్‌తో పాటు ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్‌ను కూడా కేంద్రం నియమించింది. మజుందార్ నియామకం కూడా మూడేళ్ల పాటు కొనసాగుతుంది. ఎన్‌సీడబ్ల్యూ 9వ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తు?న్న విజయా రహాట్కర్ దీనికి ముందు మహారాష్ట్ర స్టేట్ కమిషన్ ఫర్ ఉమన్ చైర్‌పర్సన్‌గా 2016-2021 వరకూ సేవలందించారు. పోక్సో, యాంటీ ట్రిపుల్ తలాక్ చర్యలు, యాంటీ ఉమన్ ట్రాఫికింగ్ యూనిట్ల వంటి అంశాలపై చట్టపరమైన సంస్కరణలపై కీలకంగా దృష్టి సారించారు. డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను ప్రమోట్ చేశారు. వీటికి తోడు నాయకత్వ ప్రతిభను కూడా ఆయన చాటుకున్నారు. నేషనల్ యూత్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షురాలిగా, మహిళ విభాగం అధ్యక్షురాలిగా ఏడళ్లు పనిచేశారు. ప్రస్తుతం నేషనల్ సెక్రటరీగా ఉన్నారు. 2007 నుంచి 2010 వరకూ ఛత్రపతి సంభాజీనగర్ మేయర్‌గా సేవలందించారు. హెల్త్‌కేర్, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించారు. ఇంటర్నేషనల్ కల్చరల్ సెంటర్‌గా సిటీని అభివృద్ధి చేసేందుకు, టూరిజం పోత్సాహానికి కృషి చేశారు. ప్రస్తుతం ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్-గవర్నమెంట్ అడ్వయిజరీ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. మహిళా సాధికారతకు చేసిన కృషికి పలు అవార్డులు అందుకున్నారు. నేషనల్ లా అవార్డు, సావిత్రభాయి పులే అవార్డులు ఆమెను వరించాయి. మహిళా లీగల్ అంశాలపై 'విధిలిఖిత్' అనే పుస్తకంతో సహా పలు పలు పుస్తకాలను రచించారు. పుణె యూనివర్శిటీలో ఫిజిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ, హిస్టరీలో మాస్టర్ డిగ్రీ పొందారు.

## మహిళను ఆటోలో ఎక్కించుకొని అత్యాచారం

అక్కడి నుంచి డిచ్‌పల్లి ప్రాంతానికి తీసుకువెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలు నగరానికి చేరుకుని శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఒకటో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారు డిచ్‌పల్లికి చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధిత మహిళను వెంటబెట్టుకుని ఘటనాస్థలికి తీసుకెళ్లి పోలీసులు పరిశీలించారు. బస్‌స్టాండ్ వద్ద ఆటోకు సంబందించిన వీడియో ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# నిర్మాణరంగంలో హైదరాబాద్ అగ్రగామిగా నిలవాలి

**మొదటిపేజీ తరువాయి**

ఉత్తర హైదరాబాద్ ఇంకా విస్తరించి నివాస సముదాయాలు, విల్లాలతో శోభిల్లుతుందని శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రదర్శనలో 15 మంది డెవలపర్లు సుమారు 100 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇళ్ల కొనుగోలుదారులకు విస్తృత శ్రేణి నివాస ప్రాపర్టీలను అన్వేషించడానికి, నిపుణుల సలహా పొందడానికి, ప్రముఖ డెవలపర్లతో మాట్లాడే అవకాశాన్ని ఈ ప్రదర్శన అందించింది. ఈ ప్రదర్శనలో పాల్గొన్న ప్రముఖ డెవలపర్లలో అపర్ణా కన్స్ట్రక్షన్స్, ప్రైమార్క్, సాకేత్ డెవలపర్స్, సుబిషి ఇన్ఫ్రా, శిల్పా ఇన్ఫ్రాటెక్, మోడీ బిల్డర్స్, శాంతా శ్రీరామ్, గోల్డెన్ కీ, గ్రోత్ స్టోరీస్, లెక్సస్ గ్రూప్, ఎస్ క్యూబ్ తదితర సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థలు సందర్శకులకు ఆకర్షణీయమైన పండుగ ఆఫర్లు, రాయితీలను అందిస్తున్నాయి. ప్రదర్శన ఆదివారం కూడా కొనసాగుతుంది.



## కెసిఆర్ కుటుంబానిది
# దోపిడీ చరిత్ర



**మొదటిపేజీ తరువాయి**

చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి' అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుందన్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గుల్ఫాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

## రెచ్చగొట్టే వారి
# ఉచ్చులో పడకండి

**హైదరాబాద్:**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లపాటు ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇప్పుడేమో పోటీ పరీక్షలను వాయిదా వేయాలని అంటోందని అన్నారు. పోలీసు డ్యూటీ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి యథాతథంగా జరుగుతాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'పరీక్షలకు సిద్ధం కండి. 95శాతం మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. మరో 5శాతం మంది డౌన్లోడ్ చేసుకోండి. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మకండి. వారు చేయరు..ఇప్పుడున్న ప్రభుత్వం చేయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. మేం వచ్చాకే వేల ఉద్యోగాలు కల్పిస్తున్నాం' రేవంత్ పేర్కొన్నారు. 'తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేశాం. 15 వేల మంది పోలీస్ సిబ్బందిని కొత్తగా నియమించాం.1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశాం. నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందాలని కొందరు చూస్తున్నారని, వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. 564 గ్రూప్ వన్ పోస్టుల నియామకాల కోసం మెయిన్స్ పరీక్షను సోమవారం నిర్వహించబోతున్నం. ప్రతిపక్షాల ఉద్యోగాలు పోయాయి. వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి. గతంలో ఉన్న జీఓ 55 రద్దుచేసి గ్రూప్ వన్ నోటిఫికేషన్ ఇచ్చాం. అదే సమయంలోనే జీఓ 29 తెచ్చాం. ఈ జీవో ద్వారా రిజర్వేషన్లు ఖాళీల భర్తీ విషయంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్న 1:50 పిలవాలని నిర్ణయించాం. 31 వేల మందికి పైగా మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పుడు 1:100 లెక్కన పిలవాలి అని ఆందోళన చేస్తున్నారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన నిబంధనలను మధ్యలో మారిస్తే కోర్టులు ఊరుకుంటాయా అని ప్రశ్నించారు. నోటిఫికేషన్ ఇచ్చే సమయంలోనే 1:100 కోరుకుని ఉంటే మీ ఆలోచనకు తగ్గట్టే ఇచ్చేవాళ్లం అన్నారు. నోటిఫికేషన్లు రద్దయి, యువత రోడ్డుమీద పడితే ఆలోచించే వారిని దూరం పెట్టాలని అన్నారు. రిజర్వేషన్ ప్రకారమే సెలెక్ట్ చేస్తే వేలమంది ఎస్సీ, ఎస్టీలకు అవకాశం వచ్చింది. రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేస్తుంటే కొంతమంది గందరగోళం సృష్టిస్తూ ఉన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు కనీసం మీకు అపాయింట్మెంట్ అయినా ఇచ్చారా..? ప్రజా యుద్ధనౌక గద్దర్ సమస్యలు చెప్పుకోవడానికి వెళ్తే నాలుగు గంటలపాటు ఎండలో నిల్చోబెట్టిన నీచమైన చరిత్ర వాళ్లది. గ్రూప్ 1 హాల్ టికెట్లు 95 శాతం మంది తీసుకున్నారు.. ఇంకా తీసుకొని వారు హాల్ టికెట్లు తీసుకొని పరీక్షకు సన్నద్ధంకండని సిఎం సూచించారు. న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని సమర్థించాయి. మీ భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుంటోంది. వారి ఉచ్చులో పడకండి. ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది. అన్నగా నేను పరీక్షలు నిర్వహిస్తుంటే, వద్దు అని ఆందోళన చేస్తున్నారు ఆలోచించండి. మీకు అవకాశాలు ఇవ్వడం కోసమే పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఆందోళనలను విరమించి అపోహాలకు దూరం కండి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పుడు ఉదారంగా వ్యవహరించండి. నిరుద్యోగులపై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు.. పొరపాటున కేసులు పెడితే ఉద్యోగాలు సాధించడంలో ప్రతిబంధకంగా మారుతాయి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న క్రమంలో కేసులు పెట్టవద్దని పోలీసులను ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

**ఆందోళనకు బండి సంజయ్ తదితరుల మద్దతు**
**చలో సెక్రేటరియట్‌ను అడ్డుకున్న పోలీసులు**
**బండి సంజయ్ అరెస్టు. .బిజెపి అఫీస్‌కు తరలింపు**

హైదరాబాద్ : గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై బండి సంజయ్ మండిపడ్డారు. మరోవైపు ఆందోళన చేస్తున్న గ్రూప్ వన్ అభ్యర్థులను డీజీపీ జితేందర్ హెచ్చరించారు. గ్రూప్ 1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను రక్షించాలనే శుక్రవారం ఆందోళనను అరికట్టామని అన్నారు. సమస్య పరిష్కారానికి సుప్రీం కోర్టు కు వెళ్ళాలి కానీ రోడ్ల మీద ఆందోళన చేస్తే ఊరుకోమంటూ డీజీపీ జితేందర్ వార్నింగ్ ఇచ్చారు. కాగా.. గ్రూప్ వన్ మెయిన్స్‌కు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21 నుంచి 27 వరకు గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరుగనున్నాయి. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.

## యాహ్యా సిన్వర్ హతంతో పెద్ద నష్టమే


**అయినా హమాస్ పోరాటం ఆగదు- ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ**

టెహ్రాన్ : హమాస్ మిలిటెంట్ సంస్థ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ దళాలు హతమార్చడంపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. సిన్వర్ మృతి బాధ కలిగిస్తోంది.. అయినప్పటికీ అతడు అమరుడు కావడంతో అంతా అయిపోయినట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ దాడిలో అతడు చనిపోయినా హమాస్ ఇంకా ఉనికిలోనే ఉందని.. ఎప్పటికీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 'శత్రువులు తమపై విపరీత దాడులకు పాల్పడుతున్నా సిన్వర్ దృఢ సంకల్పంతో వారికి ఎదురు నిలిచారు. వారి వ్యూహాలకు దీటుగా బదులిచ్చారు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిపిన దాడులకు సూత్రధారిగా వ్యవహరించి ఇజ్రాయెల్‌ను ఆయన దెబ్బ కొట్టిన తీరును ప్రపంచం ఎప్పటికీ మరిచిపోదు' అని ఖమేనీ అన్నారు. ఇజ్రాయెల్- హెజ్‌బొల్లాల మధ్య జరుగుతున్న పోరులో హమాస్ చీఫ్ నస్రల్లా మరణం తర్వాత లెబనాన్‌లోకి తన బలగాలను పంపేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఆ దేశ ఉన్నతస్థాయి అధికారిని ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా వెల్లడిరచింది. ఇటీవల ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడికి దిగిన సంగతి తెలిసిందే. అనంతరం దీనిపై ఖమేనీ స్పందిస్తూ హమాస్ అప్పటి అధినేత ఇస్మాయెల్ హనియా, హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, నిల్ఫోరూషన్ మరణానికి ప్రతీకారంగా ఈ దాడులు చేపట్టినట్లు ప్రకటించారు.

# వాటర్ బాటిళ్లు, నోట్ బుక్స్‌పై తగ్గనున్న జిఎస్టీ

**మొదటిపేజీ తరువాయి**

దీన్ని 5 శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. అలాగే రూ.10 వేల్లోపు ధర కలిగిన సైకిళ్లపై 12 శాతం 5 శాతానికి తగ్గించేందుకు ఈ సమావేశంలో నిర్ణయించారు. నోట్ బుక్స్‌పైనా జీఎస్టీని 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ఈ నిర్ణయాలను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే ఆ మేర ఊరట కలగనుంది.అలాగే, రూ.15 వేలు కంటే అధిక విలువ కలిగిన షూస్, రూ.25వేల కంటే ఎక్కువ ధర ఉన్న చేతి వాచ్‌లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని ఉప సంఘం ప్రతిపాదించింది. మొత్తం ఈ భేటీలో 100 వస్తువులకు సంబంధించి జీఎస్టీ రేట్లను చర్చించారు. 12 శాతం పన్ను పరిధిలో ఉన్న చాలా వస్తువులపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. దీంతో పాటు 18 శాతం శ్లాబులో ఉన్న హెయిర్ డ్రైయర్లు, హెయిర్ కర్లర్లు, బ్యూటీ, మేకప్ సామగ్రిపై ఉన్న జీఎస్టీని మళ్లీ 28 శాతం శ్లాబులోకి చేర్చాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ప్రస్తుతం జీఎస్టీలో 5, 12, 18, 28 శాతం చొప్పున నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి. అవసరమైన వస్తువులను తక్కువ శ్లాబులో, లగ్జరీ వస్తువులను ఎక్కువ శ్లాబులో ఉన్నాయి. కొన్ని వస్తువులకు 28 శాతం జీఎస్టీతో పాటు అదనంగా సెస్సు కూడా విధిస్తున్నారు. వివిధ రకాల వస్తువులపై విధిస్తున్న సగటు జీఎస్టీ రేటు 15.3 శాతం దిగువకు చేరిన వేళ.. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరించాలని నిర్ణయించారు. ఇది లావుంటే పూర్తి స్థాయిలో బీమా కవరేజీ అందించే టర్మ్ పాలసీలతో పాటు, సీనియర్ సిటిజన్ల కోసం తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. సాధారణ పౌరులకు నిర్దేశిత పరిమితి వరకు మినహాయింపు ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఆరోగ్య, సాధారణ బీమా ప్రీమియంలపై జీఎస్టీ విధించే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం శనివారం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా టర్మ్, ఆరోగ్య బీమా పాలసీలను మినహాయించాలన్న చర్చ జరిగింది. దీనిపై జీఎస్టీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. టర్మ్ ఇన్సూరెన్స్‌తో పాటు రూ.5 లక్షల వరకు తీసుకునే ఆరోగ్య బీమాపై జీఎస్టీ నుంచి మినహాయించాలని సమావేశంలో నిర్ణయించారు. రూ.5 లక్షల కవరేజీ దాటితే 18 శాతం జీఎస్టీ విధించనున్నారు. సీనియర్ సిటిజన్లకు మాత్రం కవరేజీతో సంబంధం లేకుండా.. జీఎస్టీ నుంచి మినహాయించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ విషయంలో మంత్రివర్గ సహచరుల నుంచి ఏకాభిప్రాయం వ్యక్తమైందని బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి తెలిపారు. బీమా ప్రీమియంలపై జీఎస్టీ తొలగించాలన్న డిమాండ్ల వేళ గత నెల జీఎస్టీ కౌన్సిల్ సమావేశమైంది. ఈ అంశంపై మరింత లోతుగా చర్చించేందుకు 13 మంది సభ్యులతో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. సామ్రాట్ చౌదరిని కన్వీనర్‌గా నియమించారు. ఇందులో ఏపీ, తెలంగాణతో పాటు ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కేరళ, గుజరాత్ తదితర రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఈ నెలాఖరుకు కౌన్సిల్‌కు నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.



## కక్షసాధింపు కేసులతో మసకబారుతున్న ప్రభ !

సంపాదకీయం

రాజకీయ అవినీతిపై మోడీ తన పదేళ్ల పాలనలో ఒక్క నేతపైనా కేసును రుజువు చేయించలేక పోయారు. కేవలం విచారణలు, జైళ్లు, బెయిళ్లు లాగా కథ నడుస్తోంది. మొన్నటికి మొన్న ఆప్ నేత సత్యేంద్ర జైన్ దాదాపు రెండేళ్ల తరవాత జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. అంతకుముందు సిసోడియా, కేజ్రీవాల్, కవిత, హేమంత్ సోరెన్ వంటి వారు కూడా బెయిల్‌పై వచ్చారు. ఈ అందరిలో ఒక్కరిపైనా కేసులు రుజువు కాలేదు. దీనినిబట్టి ఇడి, సిబిఐల సమర్థతపైనా అనుమానాలు వస్తున్నాయి. అంతేగాకుండా ఇవన్నీ కూడా కేవలం రాజకీయ కక్షసాధింపు కేసలుగానే ప్రజలు ఆలోచిస్తున్నారు. నిజానికి అవినీతి కేసుల్లో నిక్కచ్చిగా వ్యవహరించడం లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఎపిని అడ్డగోలుగా ఐదేళ్లు పాలించి, అక్రమాలకు పాల్పడ్డా కేసులు లేకుండా పోయాయి. కెసిఆర్ కుటుంబం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డా కనీసం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఇలా నేతల అవినీతిపై ఆరోపణలు చేసింది సాక్షాత్తు ప్రధాని మోడీయే. అయినా అవి విచారణకు నోచుకోలేదు. ఒక్కరు కూడా శిక్షార్హులు కాలేదు. దీనికంతటికీ కేసుల్లో బలం లేకపోవడం లేదా చిత్తశుద్ధి లోపించడం వటంటి కారణాలు కావచ్చు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతిని దునుమాడాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవాలి. అవినీతికి పాల్పడే నేతలను శిక్షించాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుంటే.. అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉంటున్నాయి. కేజ్రీవాల్, సిసిఓడియా, సత్యేంద్ర జైన్, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్ లాంటి వారిని వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరుతో ఒరిగిందేమీ లేదు. కేసుల్లో బలం లేకపోవడం, రుజవులు సంపాదించకపోవడం, కేవలం వేధింపు చర్యగానే చూడాలి. అలాగే తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులుగా రాజ్యమేలిన కెసిఆర్, జగన్‌లను మాత్రం ఏమీ చేయలేక పోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. కవితను అరెస్ట్ చేసి జైలులో పెట్టినా కేసు నిలబడలేదు. దీంతో ప్రజలే తీర్పును ఇచ్చారు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి అవినీతికి పాల్పడ్డ కెసిఆర్, జగన్‌లను అధికారానికి దూరం చేశారు. ఐదేళ్లపాటు ఎపిలో జగన్ బెయిల్‌పై ఉన్నా మోడీ పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రినే అరెస్టు చేయించింది. ఢల్లీ, జార్ఖండ్‌లలో సిఎంలను అరెస్ట్ చేయించి మోడీ చరిత్ర సృష్టించారు. ఈడీ చర్యల కారణంగా దానికి ఉన్న ప్రతిష్ట దిగజారింది. సిబిఐ ప్రతిష్టా దిగజారింది. ఈ రెండు సంస్థలు దర్యాప్తులో పెద్దగా పురోగతి సాధించలేక పోతున్నాయి. ఎపిలో వైఎస్ వివేకనందరెడ్డి హత్య కేసును ఛేదించలేక పోయారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాము, తమ కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ కేసులు ఎదుర్కొన్న నేతలు వ్యాఖ్యానించారు. ఇకపోతే కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు జార్ఖండ్‌లో సోరేన్‌కు మాత్రమతప్పలేదు.

ప్రజలు ఇలాంటి దర్యాప్తులపై ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. తాజాగా సిబిఐ, ఈడీ, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకత వస్తోంది. . నిజానికి కుంభకోణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాల్సిందే. కానీ కొందరిని మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గూటిలో లేని వారికే వేధింపులు రావడం గమనించవచ్చు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల నేతలు చేస్తున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఎందుకంటే కవిత జైలుకు వెళ్లడం, బెయిల్‌పై రావడం తప్ప దర్యాప్తులో పురోగతి లేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు. కానీ ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారం ఇప్పటికీ సాగుతోంది. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇప్పటికైనా సిబిఐ,ఇడిలను పటిష్టం చేయాలి. రాజకీయాలకు దూరంగా స్వతంత్రంగా అవి పనిచేసుకునేలా చేయాలి. అప్పుడే అవినీతి నేతలకు వణుకు పుడుతుంది.

# మోడీ విధానాలే కాంగ్రెస్‌కు రక్ష

**పార్లమెంట్ ఎన్నికల నుంచి గుణపాఠం నేర్వని బిజెపి**

**ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు**

**న్యూఢిల్లీ:**

మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించారు. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం అవుతోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా బిజెపి గెలిచింది. దీంతో ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. ఇప్పటికీ మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరు. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్, ఢల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు.తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడిరది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలె కాంగ్రెస్ గొడుగు కింద బలంగా మారుతాయి. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది.



2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం

తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్నాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయం కృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకోగలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారేమోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తర ప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను వెంటాడుతోంది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. అయితే ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు.

# విద్యుత్ ఛార్జీల నియంత్రణ ఏదీ



**ట్రూ అప్ ఛార్జీలపై పొంతన లేని ప్రకటనలు**


**అమరావతి :**

విద్యుత్ చార్జీలు నియంత్రిస్తాం, విద్యుత్ బిల్లుల భారం తగిస్తాం అని ఉమ్మడి మేనిఫెస్టో (ఆరవ పేజీలో) హామీనిచ్చి అధికారానికి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలి. సర్దుబాటు చార్జీలు విద్యుత్ వాడకానికి సంబంధించినవే. అంతకన్నా ముఖ్యంగా రెండున్నరేళ్ల క్రితం వాడిన కరెంటుకు ఇప్పుడు చెల్లించాలనడం దారుణం. కూటమి సర్కారు చార్జీలను నియంత్రించడం కాదు సరికదా మరింత విశృంఖలం గావిస్తున్నది. బిల్లుల భారం తగ్గించడం గాక పెనుభారం మోపుతోంది. ఏలినవారు విజ్ఞతతో యోచించి ప్రతిపాదిత 'సర్దుపోటు'ను ఉపసంహరించడం అందరికీ శ్రేయస్కరం! సర్దుబాటు చార్జీల మూలంగా యూనిట్‌కు రూ.1.27 మాత్రమే భారం పడుతుందని డిస్కాముల వివరణ పత్రం పేర్కొన్నది. రాష్ట్ర వ్యాప్త విద్యుత్ వినియోగం, సర్దుబాటు చార్జీ సగటు లెక్కించి ఆ మొత్తం తేల్చేశారు. కానీ వాస్తవానికి సర్దుబాటు చార్జీలను ఆయా త్రైమాసికాలనుబట్టి, ఆయా డిస్కాములు ఎంత చొప్పున వసూలు చేయవచ్చునో ఇ.ఆర్.సి నిర్ణయిస్తుంది. ఆ ప్రకారం అది ఒక్కో డిస్కాముకు ఒక్కో త్రైమాసికానికి యూనిట్‌కు ఒక్కో విధంగా ఉంటుంది. ఈ మాత్రం లాజిక్ కూడా లేకుండా ప్రజలను మభ్యపుచ్చేందుకు ప్రభుత్వ రంగంలోని డిస్కాములు యత్నించడం దారుణం. అంతేగాక ఇది పేదలకు పెనుభారం. ప్రస్తుతం వున్న టారిఫ్ ప్రకారం రోజుకు ఒక్క యూనిట్ మించకుండా (నెలకు 30 యూనిట్లు) వాడే నిరుపేదలు ఒక్కో యూనిట్‌కు ఇంధన చార్జీగా రూ.1.90, అదే నెలకు 400 యూనిట్లకు పైబడి వాడే సంపన్నులు యూనిట్‌కు రూ. 9.75 చొప్పున చెల్లించాలి. డిస్కాముల వివరణలో పేర్కొన్న సర్దుబాటు రూ.1.27 మాత్రమే అనుకున్నా నిరుపేదల ఇంధన చార్జీకి అదనంగా 67 శాతం చెల్లించాలి. అదే సంపన్నులకు మాత్రం అది 13 శాతమే! మొత్తం విద్యుత్ సంస్కరణల మాటున జరిగేవి ఇలాంటి మాయాజాలాలను ప్రజలు గుర్తించాలి. 11 వేల కోట్లకు పైగా సర్దుబాటు చార్జీ కూడా ఈ వరుసలోనే ఉందని వార్తలొచ్చాయి. అంటే మొత్తం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు చెల్లించాలన్నమాట. ఇప్పటికే అధిక ధరలు, తరుగుతున్న ఆదాయాలతో సతమతమవుతున్న ప్రజానీకం పులి మీద పుట్రలా పడిన విద్యుత్ భారాన్ని ఎలా చెల్లించగలం అని ఆందోళన చెందుతున్నారు. జనం గందరగోళ పడుతుండగా ఈ సర్దుబాటు చార్జీలకు ఇప్పటి ప్రభుత్వానికి సంబంధం లేదని డిస్కాములు అక్టోబర్ 1న సుదీర్ఘ వివరణ ఇచ్చాయి. ట్రూ అప్, ఎఫ్‌పిపిసిఎ వంటి పేరుతో ఎప్పుడో వాడుకున్న కరెంటుకు ఇప్పుడు చార్జీ వసూలు చేయడమేమిటి? వాటిని రద్దు చేయండి' అని ప్రజలు చాలా ఏళ్లుగా ఆందోళన చేస్తున్నా పాలకులు వెనక్కు తగ్గడంలేదు. రాష్ట్రంలో ఎవరు అధికారంలోవున్నా ఈ విషయంలో మాత్రం మార్పు లేదు. సర్దుబాటు చార్జీలను నిర్ణయించి, ఆ మొత్తాన్ని వినియోగదార్ల నుండి ఎప్పుడు ఎన్ని వాయిదాల్లో వసూలు చేయాలో ఇఆర్‌సి ఉత్తర్వులిస్తుంది. కాబట్టి ఈ మొత్తం పక్రియ ఒక త్రైమాసికం పూర్తయిన వెంటనే నిర్దిష్ట గడువులోగా పూర్తి కావాలి. అధికారం ఏ పార్టీ చేతిలోవున్నా విద్యుత్ భారాలు, ఆ విధానాలూ అలాగే కొన సాగుతున్నాయి! ఒ ప్పందాలు కుదుర్చుకున్న ప్లాంట్ల నుండి రాష్ట్రంలో డిమాండ్‌కు తగినంత విద్యుత్ సరఫరా కావడం లేదంటూ ఓపెన్ మార్కెట్‌లో అధిక ధరకు పవర్ ఎక్స్‌ఛేంజి నుండి డిస్కాములు భారీగా కొనుగోలు చేశాయి. ఇవన్నీ ఆనాటి ప్రభుత్వ పెద్దల ఆదేశానుసారమే జరిగాయన్న విషయం మరువరాదు.

# వచ్చే నెలలో అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

**ఇప్పటి నుంచే ఏర్పాట్లపై టిటిడి దృష్టి**

శ్రీవారి పట్టపురాణి శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వేళయింది. ఏటా కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతాయి. నవంబర్ 28 నుండి డిసెంబర్ 6 వరకు జరిగే శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు తిరుచానూరు ముస్తాబు అవుతోంది. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టిన టిటిడి పనుల్లో నిమగ్నమైంది. ఈ మేరకు బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులతో కలిసి ఏర్పాట్లను టిటిడి జెఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. అమ్మవారి ఆలయం, పుష్కరిణి, మాడవీధులు, నవజీవన్ కంటి ఆసుపత్రి సమీపంలోని ఖాళీ స్థలం, ఘంటసాల సర్కిల్, హైస్కూల్ పరిసరాలు, పసుపు మండపం, పూడి రోడ్డు తదితర ప్రాంతాలను జేఈఓ వీరబ్రహ్మం పరిశీలించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అమ్మవారి మూలమూర్తి దర్శనంతో పాటు వాహన సేవలు వీక్షించేలా టిటిడి లోని అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన పంచమి తీర్థం లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, రేణిగుంట, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, పూడి రోడ్డులోని గోశాల వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. తమిళనాడు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అర్థం అయ్యేలా తమిళ భాషలోనూ సైన్ బోర్డులు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు జేఈఓ వీరబ్రహ్మం. ఇక అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భద్రతా పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకొని పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు టిటిడి సివిఎస్వో శ్రీధర్ తెలిపారు.పంచమి తీర్థం రోజున భక్తులు సేద తీరేందుకు ఏర్పాటు చేసే షెడ్లలో, క్యూలైన్లు, పుష్కరిణి వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా తిరుమల నుంచి పసుపు ఊరేగింపు మార్గాలను ముందే పరిశీలించి ఆ మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టిటిడి సిఈ సత్యనారాయణ, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు తో పాటు పలువురు అధికారులు కూడా పర్యవేక్షించారు.




## తీరు మార్చుకోని కెనడా ప్రభుత్వం

**నిస్సిగ్గుగా దౌత్యవేత్తలపై నిఘా**

న్యూఢిల్లీ : భారత్‌తో దౌత్యసంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నా కెనడా వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పులేదు. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాంగమంత్రి మెలానీ జోలీ వల్లెవేశారు. అక్కడున్న మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై బురదజల్లే పక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు. వియన్నా కన్వెన్షన్ ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని మెలానీ వ్యాఖ్యలు చేశారు. సిక్కుల అతివాద నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో ఏకంగా భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మను చేర్చింది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య అగ్గిరాజేసింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన్ని, మరికొందరు అధికారుల్ని అక్కడి నుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది.

# అమరావతి చరిత్రను తిరగ రాస్తున్నాం

- రాజధాని కలను సాకారం చేస్తున్నాం
- అమరావతిలో రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం
- సిఆర్‌డిఏ పనులను ప్రారంభించిన సిఎం చంద్రబాబు





**అమరావతి, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సీఆర్‌డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో తెదేపా హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండిరగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'చరిత్రను తిరగ రాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. ముందుచూపుతో ఆనాడే సైబరాబాద్‌లో 8 వరుసల రోడ్లు వేశాం. శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని, సమాజ హితం కోసం వీరీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైకాపా ప్రభుత్వంపై గట్టిగా పోరాడారని అన్నారు. 'రాష్ట్రానిక మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని.. ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వెల్లడిరచారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అభినందించిన సీఎం... భూసేకరణలో మంత్రి నారాయణ చాకచక్యంగా వ్యవహరించారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు బావుంటుందని రైతులు ఇంత పెద్ద ఎత్తున భూమి ఇచ్చారని తెలిపారు. దాదాపు 4300 ఎకరాలు భూ సేకరణ చేశామని... వీరీరు సమాజహితం కోసం భూమి ఇస్తే గడచిన ప్రభుత్వం అమరావతి రైతాంగంను చాలా బాధపెట్టిందని మండిపడ్డారు. రైతు మహిళలు వీరోచితంగా పోరాడారని.. రాణి రుద్రమ కన్నా వీరోచితంగా పోరాడారని కొనియాడారు. ' వీరీరు పడిన ఇబ్బందులు నేను చూశాను.. వీరీ ఉద్యమం కోసం జోలేపట్టి ఆర్థిక సాయం చేశాం. న్యాయస్థానం నుంచి దేవస్థానంకు వెళితే అడ్డుకున్నారు వీరీరు రోడ్డుపై భోజనం చేశారు. ద్కెవ నిర్ణయం...ఈ భూమి పవిత్రమైనది. ప్రపంచంలోని అన్ని క్షేత్రాల్లో పవిత్ర మట్టి, నీరు తెచ్చాం. ఈ బిల్డింగ్‌ను వెంటనే కాస్త మార్పులు చేర్పులతో 160 కోట్లతో దీన్ని ప్రారంభించాం. నాలుగు నెలల్లో పనులు ప్రారంభిస్తాం అన్నారు. 121 రోజున మరల వచ్చి ఈ భవనాన్ని ప్రారంభిస్తాం. రాష్ట్రానికి నడిబొడ్డున అమరావతి ఎటు చూసినా 12 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. విశాఖపట్నం, కర్నూలు వెళ్లి అమరావతి ఏకైక రాజధాని అని చెపుతున్న. విశాఖ ఆర్థిక రాజధానిగా, కర్నూలులో హై కోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికీ లీజ్ పీరియడ్ అయిపోయింది అందుకు కొంత సమయం తీసుకున్నాం. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రైతులకు కౌలుగా రూ. 222 కోట్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీలకు 5000 చొప్పున కూలీ ఇస్తున్నాం'అని వెల్లడిరచారు. 'మన సంకల్పం చాలా గొప్పది...హైదారాబాద్ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు . అక్కడ సంపద సృష్టించాను. ఔటర్ రింగ్ రోడ్డు ఆధారంగా అక్కడి ప్రభుత్వం వేల కోట్లు సాధిస్తోంది. లక్ష కోట్లు అవుతుంది అని మాట్లాడారు. అమరావతికి డబ్బులు పెట్టక్కర్లేదు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ ఉండే క్యాపిటల్. రాజధాని ప్రారంభించాం మరలా రాష్ట్రమంతా, అమరావతిలోనూ రేట్లు పెరిగాయి. ప్రభుత్వ డబ్బులు ఒక్క రూపాయి అవసరం లేదు. నిన్న బెంగళూర్‌లో ఆయన ఇల్లు మునిగింది.... అమరావతి కాదు. వేరే వాడు చెడిపోవాలి అనుకుంటే మనమే చెడిపోతాం. అమరావతి అనే పేరు సబబు అని రామోజీ రావు సూచించారు. నూటికి నూరు శాతం అమరావతిని ప్రజలు ఆమోదించారు. ఇది దేవతల రాజధాని. ఈ ప్రాంతంలో ఒక్క ఎండ తప్ప అన్ని అనుకూలతలే. బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో నగర నిర్మాణం చేయాలనుకున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

- సిజిఆర్ఎఫ్ ఫోరం చైర్మన్ నాగేశ్వరరావు



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):** తమ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ వినియోగదారులు సిజిఆర్ఎఫ్ ఫోరం తీసుకువచ్చిన సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆ ఫోరం చైర్మన్ నాగేశ్వరరావు సూచించారు. శనివారం జడ్చర్ల డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోదారుల సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని వినియోగదాల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు గ్రామాల నుంచి 19 మంది వినియోగదారులు తమ సమస్యలను ఫోరం దృష్టికి తీసుకువచ్చారు. తమకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, సింగిల్ ఫేస్ కరెంటు ఉండడంతో ఇబ్బందిగా ఉందని ఫోరం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే సమస్యలను పరిష్కరిం చాలని, అనంతరం తమకు నివేదిక అందించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ల కోసం డీడీలు చెల్లించి చాలా రోజులైందని మాకు ఇంకా కనెక్షన్ ఇవ్వట్లేదని కొందరు రైతులు ఫోరం దృష్టికి తీసుకు వచ్చారు. ఫోరం దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ అన్నారు. ఇలా వినియోగదారులు ఫోరం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం సిజిఎం నెంబర్ ఫైనాన్స్ రామాంజనేయ నాయక్, మహబూబ్ నగర్ ఎస్ఈ వెంకట రమేష్ ,జడ్చర్ల డిఈఈ చంద్రమౌళి, ఏడీలు నవీన్ కుమార్, చంద్రశేఖర్, ఏఈలు పాల్గొన్నారు.



# చేరికలతో జనసేనపై విశ్వాసం పెంచింది

- గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం
- జనసేనాని పవన్ కళ్యాణ్



**అమరావతి, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):** జనసేనలో చేరికలు తమపై విశ్వాసాన్ని మరింత పెంచాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముద్రగడ క్రాంతి, గుంటూరుకు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు, నలుగురు జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్లు పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామినేని ఉదయభానుపై నమ్మకం ఉంచి ఎన్టీఆర్ జిల్లా బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్‌శాఖ పనిచేస్తోంది. అవినీతికి ఆస్కారంలేకుండా అభివృద్ధి పనులు జరుగుతు న్నాయి. రూపాయి లంచం లేకుండా, ఎవరి సిఫారసులు లేకుండా బదిలీలు జరిగాయి. కూటమి ఎమ్మెల్యేలు సిఫారసు చేసినా క్షుణ్ణంగా పరిశీలించి బదిలీలు చేశాం. లంచం అనే పదం వినిపిస్తే కార్యాలయం నుంచి వెళ్లిపోవాల్సిందే. గుడివాడ ప్రాంతంలో తాగునీటి సమస్య ఉందని మా దృష్టికి రాగానే చర్యలు చేపట్టాం. ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి.. నీటి పరీక్షలు నిర్వహించాం. నిధులు మంజూరు చేశాం. ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చటం కోసం సిద్ధంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# ఐదేళ్ల దోపిడీతో రాష్ట్రం దివాళా

- జగన్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు
- మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):** ఐదేళ్లపాటు అన్ని రంగాలను దోపిడీ చేసి అప్పులు చేసిన మాజీ సెం జగన్ ఇప్పుడు దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా మాట్లాడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు గుప్పించారు. మద్యం టెండర్లు, ఇసుక రవాణాలో దోపీడీ జరుగుతోందం టూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. అమరావతిలో శనివారం ఆయన మాట్లాడుతూ.. జగన్ ధన దాహంతో రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేశారని అన్నారు. కూటమి సర్కార్‌లో పారదర్శకంగా జరిగిన మద్యం విధానంపై విమర్శలు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. 'ఎక్సైజ్ విభాగాన్ని నిర్వీర్యం చేసి వైసీపీ మద్యం పేరుతో దోచుకుంది నిజం కాదా? అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డులేకుండా చేసుకోవడం నిజం కాదా. ఐదేళ్లు వ్యవస్థల్ని నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదం. సీనరేజి వసూళ్లను కూడా ఉపసం హరించుకున్నాం. కనీసం పారదర్శకత అంటే ఏంటో జగన్ రెడ్డికి తెలుసా? వ్యవస్థల్ని చెప్పు చేతుల్లో పెట్టుకుని రాష్ట్రాన్ని రావణకాష్టం చేసిన ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పారు. పొరుగు రాష్ట్రాలకు తరలించినా, బ్లాక్ మార్కెట్ సృష్టించినా తీవ్ర చర్యలు ఉంటాయని వైసీపీ, జగన్ గుర్తుంచు కోవాలని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

# శారదాపీఠానికి ఇచ్చిన భూములు వెనక్కి

టిడిపి ప్రభుత్వం కీలక నిర్ణయం




**అమరావతి, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):** విశాఖ శారదా పీఠంకు గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలం విషయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ శారదా పీఠంకు ఇచ్చిన స్థలం అనుమతిని రద్దు చేస్తూ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి సన్నిధిలో శారద పీఠం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీకి ఆదేశాలు ఇచ్చింది. విశాఖలో15 ఎకరాల స్థలం విలువ రూ.220 కోట్లు అయితే కేవలం రూ.15 లక్షలకు స్వాములోరీ పీఠానికి గత ప్రభుత్వం ఇచ్చేసిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ స్థలంపై దర్యాప్తు చేపట్టింది. విశాఖ నుంచి వచ్చిన నివేదికను కూటమి ప్రభుత్వంలోని కొందరు నేతలు తొక్కి పెట్టినట్లు సమాచారం. వెంటనే ఫైల్ తెప్పించుకొని అధికారులపై సీరియస్ అయ్యారు. ఆపై నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే విధంగా ఉన్న భూమిని కట్టబెట్టడాన్ని రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ప్రభుత్వం సోమవారం అధికారికంగా ఉత్వర్వులను జారీ చేయనుంది. అలాగే తిరుమల శ్రీవారి సన్నిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పీఠం నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీకి ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# మాజీ ఎంపి ఎంవివి ఇంట్లో ఇడి సోదాలు




**విశాఖపట్టణం, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):** మాజీ వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మధురవాడ భూమి కొనుగోలు కేసులో తనిఖీలు చేపట్టిన అధికారులు ఏకకాలంలో పలు చోట్ల సోదాలు చేస్తున్నారు. విశాఖ లాసన్స్‌బే కాలనీలోని ఎంవీవీ ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మాజీ ఎంపీ సత్యనారాయణతోపాటు ఆయన ఆడిటర్ జీవీ నివాసంలోనూ సోదాలు సాగుతున్నాయి. హైగ్రీవా ఇన్‌ఫ్రాటెక్, కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాల్లోనూ ఈడీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. రూ.12.5 కోట్ల లావాదేవీలకు సంబంధించిన వ్యవహారంలో ఎంవీవీపై ఈడీ ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.కేసు విచారణలో భాగంగా ఈడీ బృందాలు సోదాలు చేపట్టాయి. మరోవైపు హైగ్రీవా ఇన్‌ఫ్రాటెక్ ఓనర్ రాధారాణి, కంపెనీ ఎండీ జగదీశ్వరుడు ఇళ్లల్లోనూ తనిఖీలు చేస్తున్నారు. 2006-2008 మధ్య జరిగిన లావాదేవీలపై ఈడీ కేసు నమోదు చేయగా.. తాజాగా ఎంవీవీ ఆడిటర్ వెంకటేశ్వరరావుతో పాటు గద్దె బ్రహ్మాజీ ఇళ్లల్లోనూ సోదాలు చేస్తున్నారు. అధికారులు ఎంవీవీ ఇంటికి తాళాలు వేసి మరీ తనిఖీ చేపట్టారు. అయితే మాజీ ఎంపీ ప్రస్తుతం ఇంట్లో లేరని అధికారులు చెబుతు న్నారు. అయితే మాజీ ఎంపీ ఎంవీవీ సత్య నారాయణ తెలుగులో పలు చిత్రాలు నిర్మించారు. గీతాంజలి, అభినేత్రి, నీవెవరు సినిమాలను ఆయన నిర్మించారు.

# తిరుమల బ్రేక్ దర్శనాలకు వెసలుబాటు



**అమరావతి, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):** తిరుమలలో శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాలపై ఎమ్మెల్యేలకు వెలసుబాటు కలిగింది. సిఫారసు లేఖలపై ఇచ్చే వీఐపీ బ్రేక్ దర్శనాల పరిమితిని పెంచాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేల సిఫారసు లేఖలపై రోజుకు రెండు వీఐపీ బ్రేక్ దర్శనాలు ఇవ్వాలని చంద్రబాబు హావిరీ ఇచ్చారు. తిరుమలలో శ్రీవారి వీఐపీ దర్శనానికి ఎమ్మెల్యేల నుంచి రోజుకు ఒక సిఫారసు లేఖను మాత్రమే అనుమతిస్తున్నారు. దీని స్థానంలో రెండో లెటర్‌ను కూడా అనుమతించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. రెండో సిఫారసు లేఖను అనుమతించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాగే వారానికి ఆరు రోజులు కూడా వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యేల సిఫారసు లేఖలపై ఇచ్చే వీఐపీ బ్రేక్ దర్శనాల పరిమితిని పెంచబోతున్నట్లు వస్తున్న వార్తలతో భక్తుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

# రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత



**చౌటుప్పల్,అక్టోబరు 19(నినాదంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాజీవ్ ట్రస్టు అండగా ఉంటుందని రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఖయ్యూమ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ నల్ల నరసింహ అన్నారు. శనివారం నాడు చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన శ్రీరాములు లోకేశ్వరి కుటుంబానికి రూ. 15000, మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం బత్తుల నరసింహ కుటుంబానికి రూ.15,000 అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబం సభ్యులకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు రాజీవ్ ట్రస్టు ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ, మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు పలమాకుల యాదయ్య, తడక వెంకటేశం, కోడం రాములు, పబ్బు మహేష్ గౌడ్, గుర్రం శ్రీనివాస్, గంజి సురేష్, పబ్బు శేఖర్, గుర్రం శ్రీరాములు,చౌట లింగం గౌడ్, గుర్రం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి జూడో పోటీలకు ఎంపిక



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (నినాదం న్యూస్)** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ కెమిస్ట్ భవన్, పోచమ్మమైదానం వరంగల్‌లో నిర్వహింపబడిన జిల్లా స్థాయి జూడో ఎంపిక పోటీలలో ఏవివి జూనియర్ కళాశాల విద్యార్థులు సోమ ప్రణీత్ ప్రథమ స్థానం, వి నవదీప్ ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయిలో ఈ నెల 28న జరిగే పోటీలలో పాల్గొంటున్నందున ఏవివి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ గోపి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రాజశేఖర్, భాస్కర్, కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# చట్టాల గురించి అవగహన ఉండాలి

ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్య చంద్రకళ



**మంగపేట, అక్టోబర్ 18 (నినాదం న్యూస్) :** చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగహన కలిగి ఉండాలని ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎస్.వి.పి. సూర్య చంద్రకళ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎస్.వి.పి. సూర్య చంద్రకళ ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ జాతీయ, రాష్ట్ర సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని, చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలని అన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. చట్టం ముందు అందరు సమానులే అని, బాల్య వివాహాలు అనేది నేరమని, దేశ భవిష్యత్తు అంత స్కూల్ నుంచి ప్రారంభం అవుతుం దని, జీవితం అనేది ఓటమి నుంచి విజయం అనేది వస్తుందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్థి ఏదో ఒక్క లక్ష్యం పెట్టుకొని చదవాలి అని స్టూడెంట్స్ కు సూచించారు. మోటర్ వెహికల్ యాక్ట్, ఉచిత న్యాయ చట్టం, పోక్సో చట్టం తదితర విషయాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.కన్నయ్య లాల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి.రామ మోహన్ రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జే.సౌక్య,ఏటూరునాగారం సి.ఐ. అను ముల శ్రీనివాస్, మంగపేట ఎస్.ఐ టి.వి. ఆర్. సూరి, మంగపేట ఇంచార్జ్ ఎంఈఓ (జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు) పొదెం మేనక పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన విద్యుత్ ఉద్యోగులకు ఘన సన్మానం



**చౌటుప్పల్ అక్టోబర్ 19(నినాదం న్యూస్)** మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విద్యుత్ ఉద్యోగులు లైన్‌మెన్‌లో లైన్ ఇన్స్పెక్టర్లు బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్లారు.వారిని శనివారం తంగడపల్లి రోడ్డులో ఉన్న ఏడి ఆఫీసులో ఏఈ రాజుల సతీష్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన లైన్మెన్‌లను, లైన్ ఇన్స్పెక్టర్లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సప్పిడి వెంకట్ రెడ్డి, సబ్ ఇంజనీర్ అనూష విద్యుత్ సిబ్బంది కనుక సత్తిరెడ్డి కొలను కృష్ణారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, సత్య నారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థినిపై పెట్రో దాడి

- కాలిన గాయాలతో యువతికి రిమ్స్‌లో చికిత్స - ఘటనపై ఆరా తీసిన సిఎం చంద్రబాబు

**కడప, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):** వైఎస్సార్ జిల్లాలో దారుణం జరిగింది. బద్వేల్ సవిరీపంలోని గోపాలపురం సెంచరీ ప్లైవుడ్ వద్ద దారుణమైన ఘటన చోటు చేసుకుంది. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై విఘ్నేష్ అనే యువకుడు తీసుకెళ్లి ముళ్లపొదల వద్ద ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో సవిరీపంలో పొలం వద్ద పనులు చేసుకుంటున్న స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. తీవ్రగాయలపాల్కై కొన ఊపిరితో ఉన్న విద్యార్థినిని బద్వేల్ ఆసుపత్రికి, అక్కడి నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హుటాహుటిన ఘటనస్థలానికి బయలు దేరారు. నిందితుడు విఘ్నేష్ కోసం 4 ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కొంతకాలంగా ఇరువురు సాన్నిహిత్యంగా ఉండి ఇటీవల యువకుడు మరో యువతిని వివాహం చేసుకోన్నాడు. ఇదే విషయమై ఇరువురి మధ్య ఘర్షణకు దారితీసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడు దొరికితేనే పూర్తి సమాచారం తెలుస్తుందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న బద్వేల్ గ్రావిరీణ పోలీసులు తెలిపారు. కాగా 60శాతం వరకు విద్యార్థిని గాయపడిరదని వెల్లడిరచారు. ప్రేమ పేరుతో 8వ తరగతి నుంచే విఘ్నేశ్ .. తమకు కుమార్తెను వేధిస్తున్నాడని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. అతనికి వివాహమైనా వేధింపులు ఆపలేదని, ఇవాళ పెట్రోల్ పోసి నిప్పంటించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని నుంచి జిల్లా జడ్జి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. 'గాయపడిన ఇంటర్ విద్యార్థినికి కడప రిమ్స్‌లో చికిత్స కొనసాగుతోంది. 80శాతం గాయాలయ్యాయి. చిన్నప్పటి నుంచి ఇద్దరికీ పరిచయం ఉంది. ఇద్దరూ బద్వేలు రామాంజనేయనగర్‌కు చెందినవారే. తనను కలవాలని విద్యార్థినికి విఘ్నేశ్ ఫోన్ చేశాడు. కలవకపోతే చనిపోతానని ఆమెను బెదిరించాడు.

ఇద్దరూ పీపీకుంట చెక్‌పోస్టు సవిరీపంలోని ముళ్ల పొదల్లోకి వెళ్లారు. విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించి విఘ్నేశ్ పరారయ్యాడు. నిందితుడి ఆచూకీ కోసం నాలుగు బృందాలతో గాలింపు చేపట్టాం' అని కడప ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ దాడి ఘటనపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడారు. ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని అధికారులను ఆదేశించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు



**కాటారం అక్టోబర్ 19 నినాదం న్యూస్** కాటారం మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్షను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేజిస్ట్రేట్ రాంచందర్ రావు విధించినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ శనివారం తెలిపారు. కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన దబ్బెట చంద్రశేఖర్‌కు 4రోజుల జైలు శిక్ష, రూ. 1000జరిమానా, గూడూరు గ్రామానికి చెందిన పొట్ల సన్నీ కు 2రోజుల జైలు శిక్ష, రూ. 1,000 జరిమానా విధించినట్లు తెలిపారు. సదరు వ్యక్తులను పరకాల సబ్ జైలుకు పంపడం జరిగినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

## 6వ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం

- అయ్యప్ప మాలదారుల అన్నదానానికి దాతలు సహకార అందించాలి
- దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు



**కోదాడ (అనంతగిరి ),అక్టోబర్ 18 (నినాదం న్యూస్):**
తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో 6వ రోజు శుక్రవారం సైతం అన్నదానం కొనసాగింది. దాతల సహకారంతో 48 రోజులపాటు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని దాతలు ఎవరైనా ఉంటే సహాయ సహకారాలు అందించేందుకు దేవాలయ కమిటీని సంప్రదించవలసిందిగా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, ఐతన బోయిన వెంకటేశ్వర్లు, గాదం లింగయ్య, ఈదుల యాదగిరి, దండు రమేష్ , 240 మంది అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

## ఏసును పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నేతలు



**చింతపల్లి, అక్టోబర్ 19 (నినాదం న్యూస్)**
మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సందే ఏసు మాతృ మూర్తి దశ దిన కర్మ సంధర్భంగా మండల ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం సందే ఏసు ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 15 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాసని పెద్దయ్య, కురుమేటి కృష్ణయ్య, బావుండ్లపల్లి చెన్నయ్య,నల్ల కాశయ్య, ఆరెకంటి యాదయ్య, ఏర్పుల డావలయ్య, కొడిదూటి లక్ష్మణ్, జంగయ్య, శంకర్,వైపాక జంగయ్య, డొంక శేఖర్, ఆరకంటి యాదగిరి, చెట్టిపల్లి రవీందర్ , నల్ల శ్రీకాంత్, కురుమేటి వెంకటరమణ,పోలే యాదయ్య, పోలె రాజు, ఏర్పుల శ్రీను, ఊరే భాస్కర్, సిద్ద సాయి కుమార్, పోలె రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఘటనపై బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- లంబాడ లైవ్ ఐక్యవేదిక డిమాండ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఘటనపై న్యాయ విచారణ జరిపించి బాధ్యులైన సీఐ, ఎస్సైలపై చర్య తీసుకుని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, సర్వీస్ నుండి డిస్మిస్ చేయాలని లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా



కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్, బానోతు రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో భార్య భర్తలు గొడవలతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన లాకావత్ శ్రీను శుక్రవారం పోలీస్ స్టేషన్లోనే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఈ సంఘటనకు కారుకులైన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాకాంతరావు స్థానిక ఎమ్మెల్యేతో పోలీసులపై ఒత్తిడి తీసుకొచ్చి స్థానిక సిఐ మహేందర్ రెడ్డి. ఎస్సై సాయి ప్రసన్నలు అతనిపై చేయి చేసుకోవడంతో అవమానంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ ఘటనకు కారుకులైన యాకాంతరావుతో పాటు సీఐ, ఎస్ఐలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని సర్వీసు నుండి డిస్మిస్ చేయాలని, ఆత్మహత్య చేసుకున్న లాకావత్ శ్రీను కుటుంబానికి న్యాయం చేసి రూ. 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మోహన్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్ నాయక్, యూత్ వింగ్ ఇన్చార్జి తిరుపతి నాయక్, సుమన్ నాయక్ పాల్గొన్నారు.

## పొట్లపల్లిలో వైద్య శిబిరం



**పినపాక, (అక్టోబర్ 19) నినాదం న్యూస్**
ప్రజల ఆరోగ్యం కోసమే వైద్య శిబిరం ఏర్పాటు నిర్వహించి నట్లు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ దుర్గా భవాని అన్నారు. పినపాక మండలం పొట్ల పల్లి గ్రామా ల్లో శనివారం డాక్టర్ దుర్గా భవాని ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గా భవాని మాట్లాడుతూ పొట్ల పల్లి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలు అందరూ పాల్గొన్నట్లు తెలిపారు. 48 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశామని చెప్పారు. మండలంలోని 23 పంచాయతీలలో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేలా తగు చర్యలు తీసుకుంటా నాని డాక్టర్ దుర్గ భవాని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దుర్గాభవాని, హెచ్ఈఓ హనుమంతు, హెల్త్ అసిస్టెంట్స్ వెంకట్, ఏఎన్ఎం పార్వతి, పంచాయతీ సెక్రెటరీ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ బ్యాడ్మింటన్‌కు ఎస్వి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19( నినాదం న్యూస్)**
మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీయేట్ షటిల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్‌లో సూర్యాపేట పట్టణం లోని ఎస్వి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు షేక్ నేహాల్, సిహెచ్ కార్తీక్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులను ఆయన ఛాంబర్‌లో అభినందించారు. ఈనెల 25 నుండి 29వ తేదీ వరకు చెన్నైలోని ఎస్ఆర్ఎం సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వారు నిర్వహించే పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకన్న, అధ్యాపకులు కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టంతో చదవాలి

- పాలిటెక్నిక్ కాలేజీలో పుస్తకాలు పంపిణీ చేసిన ఐటీడీఏ పీవో
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే

**మణుగూరు అక్టోబర్ 19( నినాదం న్యూస్) :**
విద్య పట్ల విద్యార్థులు మంచి గోల్ కలిగి ఉండాలని విద్యార్థుల్లో మంచి కృషి పట్టుదల కలియుండి, ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని భద్రాచలం ఐటిడిపిఓ రాహుల్ అన్నారు. శని వారం మణుగూరులో ఉన్న పాలిటెక్నిక్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలలో మెరుగైన సౌకర్యాలను అందిస్తున్నామని అన్నారు. అందుకు అనుగుణంగా మెరుగైన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాలని ఆయన పిలుపునిచ్చారు. బోధనా పద్ధతులు ద్వారానే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందని ఆయన అన్నారు. కాలానుగుణంగా బోధన పద్ధతిలో కూడా మార్పు చెందాల్సిన అవసరం ఉందని ఆ తరహాలోనే విద్యను బోధించాలని ఆయన అన్నారు. మంచి బోధనకు విలువైన సమయాన్ని కేటాయిస్తూ విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా విద్యను బోధించాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు బోధనకు ఆకర్షితులైన విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత కూడా ఉపాధ్యాయులైనని ఆయన అన్నారు. కాలేజీలో మంచి ఫలితాల శాతం పెరగాలంటే విద్యార్థులు పట్టుదల కృషి కష్టించి చదివితేనే తమ తమ గోల్ రీచ్ అయ్యే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. పెద్దపెద్ద చదువులు చదివి పెద్ద ఉద్యోగాల్లో స్థిరపడ్డ అధికారులు కూడా ఇష్టపడి కష్టపడి చదివిన వాళ్లేనని ఆయన పేర్కొన్నారు. మన లక్ష్యం మన ఆశయం మంచిదైతే ఎంత కఠోరమైన చదువులను సైతం అవలీలగా నేర్చుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు కాలేజీలో క్రమశిక్షణతో మెలగాలని ఆ క్రమశిక్షణ చదువులు పట్ల ఆకర్షితుల అయ్యేవిధంగా భావాలు కలుగుతాయని అన్నారు. ఈ ప్రాంతంలోనే పుట్టిన నేను చదువుకునే సమయంలో అనేక కష్టాలు పడ్డానని అనేక బాధలు చూసానని ఆయన అన్నారు. బాధలను అధిగమించి ఎమ్మెల్యే స్థాయికి వెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. పేదరికం అంటే ఏంటో కళ్లారా చూసి అనుభవించిన ఎన్నో అనుభవాలను ఎదురొడ్డి పోరాడి విద్యను అభ్యసించానని ఆయన అన్నారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాతనే ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కాలేజ్‌ని ప్రారంభిం చడం జరిగిందని ఆయన అన్నారు. ఈప్రాంతం లో పాలిటెక్నిక్ కాలేజీ లేకముందు సుదీర్ఘ ప్రాం తాలైన పాల్వంచ కొత్తగూడెం ఖమ్మం ప్రాంతా లకు వెళ్లి అనేక కష్టాలు పడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించారని అన్నారు. విద్యార్థుల బాధలు దగ్గరుండి చూసిన నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి మణుగూ రులో ఐటిఐ కాలేజీ స్థాపించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగ ముని నాయక్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




పాలిటెక్నిక్ కాలేజీలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో

## జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**మణుగూరు అక్టోబర్ 19( నినాదం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలో జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ, టియుడబ్ల్యూ జే(టీజేఎఫ్) నాయకులు మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డికి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఇల్లందు మండలంలో ఆదాబ్ హైదరాబాద్ అనే దినపత్రిక రిపోర్టర్‌గా పనిచేస్తున్న నిట్ట సుదర్శన్‌పై, శుక్రవారం రాత్రి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి కొట్టడం జరిగిందని వివరించారు. దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం మణుగూరు డివిజన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు వార్తలు సేకరణ కోసం ఎక్కడికి వెళ్లినా కావాలని కేసులు పెట్టి వేధిస్తున్నారని వినతిపత్రం ద్వారా వివరించారు. సమాజంలో అవినీతిపరులు వారు చేసే కార్యకలాపాల కోసం వార్తలు సేకరణ కోసం వెళ్లే వారిపై కక్షపూరితంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని వారు పేర్కొన్నారు. అవినీతిని ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని అటువంటి వారి ఫిర్యాదులను స్వీకరించవద్దని వారు పేర్కొన్నారు. రాజకీయ కక్షలతో కేసులు పెట్టే వారి సూచనలను స్వీకరించిన పోలీసులు తొందరపడి కేసులు నమోదు చేయకుండా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సంఘంలో జరుగుతున్న అవినీతిని బయటికి తీసే జర్నలిస్టులపై ఎదురు దాడి చేస్తూ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వినతిపత్రం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే టీజేఏఎఫ్ జిల్లా నాయకులు కృష్ణ మోహన్, శ్రీహరి, కనుక రమేష్, రామిరెడ్డి, ఉపాధ్యక్షులు దాసరి వెంకట్, మిట్టపల్లి శ్యామ్ రాజేంద్రప్రసాద్, ఉల్లి రామా రావు, పులిపాటి పాపారావు, సత్యనారాయణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**ఇల్లందు,అక్టోబర్19(నినాదం న్యూస్):**
పాత్రికేయుడుపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం రాత్రి మండల పరిధిలోని జగదాంబగుంపు వద్ద పాత్రికేయుడు నిట్ట సుదర్శన్‌పై విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటనను ఖండిస్తూ తక్షణమే నిందితులను కఠినంగా శిక్షించి మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం డీఎస్పీ చంద్రభాను కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం పాత్రికేయుడు నిట్ట సుదర్శన్ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, పాత్రికేయులు మాటేటి మధుబాబు,రమేష్,సంతోష్,రాజశేఖర్,బత్తుల రాధాకృష్ణ,డానియల్‌ర్, సురేందర్ బాబు, శేషగిరిరావు, విజ్ఞాన్,రవి,వివేకానంద,చాంద్ పాషా,వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# పదవులతో పార్టీ సేవలకు న్యాయం

- మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు
- గ్రంథాలయ చైర్మన్‌గా ఎన్నికైన వంగ వీటి రామారావును అభినందించిన ఎర్నేని

**కోదాడ, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తొలినుంచి సేవలందించే వారికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు న్యాయం చేస్తున్నారని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావుకు జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియామకమైన సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామారావు మొదటి నుంచి పార్టీ కోసం నిరంతరం కృషి చేశాడని వారి సేవలను గుర్తించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి న్యాయం చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. గ్రంథాలయ చైర్మన్ గా జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాలతో పాటు కోదాడ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలి అన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వంటి పులి వెంకటేష్, చందు నాగేశ్వరరావు, నెమ్మాది దేవమణి, లైటింగ్ ప్రసాద్,కాజా మోహినిద్దీన్, వేలాద్రి, సైదిబాబు, మైలారి శెట్టి భాస్కర్, ముస్తఫా, వంటి పులి శ్రీను, మేకపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం

- 9వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి**
**అక్టోబర్ 19 (నినాదం న్యూస్)**
ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెం ఇన్ ఫ్రంట్ జీసస్ హైస్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర 9వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్గర్ల్స్ 2024-2025 ఛాంపియన్షిప్ వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాఫ్ట్ బాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. అనంతరం క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులచే ఎమ్మెల్యే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నదని తెలిపారు. క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపు ణ్యాలను వెలికి తీసి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేలా క్రీడాకారులను తయారు చేయాలని తెలిపారు. పోటీతత్వం ఉంటేనే క్రీడల్లో మరింతగా రాణించగలుగుతారని అన్నారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మన రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సాయం, ఇంటి స్థలం కేటాయిస్తూ గౌరవించుకుంటున్నారు. ఈ కార్యక్రమ ంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి అజీజ్ ఖాన్, కైలాష్ యాదవ్, స్కూల్ ప్రిన్సిపాల్ మరియమ్మ, సాఫ్ట్ బాల్ జాయింట్ సెక్రటరీ శోభన్, రాజేందర్, జిల్లా డివైఎస్ఓ సత్యవాణి, దివ్య, కార్పొరేటర్లు తూర్పటి సులోచన- సారయ్య, జన్ను శీభరాణి - అనిల్ కుమార్, ఆత్మకూర్ వైస్ చైర్మన్ తగేళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, విద్యార్థినీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## చట్టాలున్నా మహిళలపై ఆగని దాడులు

- ఐద్వా



**కారేపల్లి అక్టోబర్ 19 నినాదం న్యూస్**
మహిళల రక్షణకు చట్టాలుచేస్తున్న పాలకులు వాటిని అమలులో అలసత్వంతోనే దాడులు ఆగటం లేదని ఐద్వా కారేపల్లి మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి అన్నారు. ఈనెల 21,22,23 తేదిలలో కొత్తగూడెం జరుగు ఐద్వా 4వ రాష్ట్ర మహాసభల ప్రచారంలో భాగం శనివారం కారేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వాల్ పోస్టర్లు అంటిస్తూ, కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళ్తున్నా పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు ఆగటం లేదన్నారు. ఐద్వా రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 21న జరుగు బహిరంగ సభకు తరలి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు మేకల స్వరూప, పోతర్ల సునిత, అసూరి సరస్వతి, గడ్డబోయిన సుభద్ర, రేపాకుల సుగుణమ్మ, కరపటి సీతమ్మ, పాయం వరలక్ష్మి, చల్లా మల్లమ్మ, కేసగాని నీలిమ, సక్కుబాయి, పుల్లమ్మ, సామయ్య, రమ్య తదితురులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి గౌసుద్దీన్ సాయం



**కారేపల్లి అక్టోబర్ 19 నినాదం న్యూస్**
కారేపల్లి యాదవ బజార్‌లో కిడ్ని వ్యాధితో బాధపడుతున్న రాబోత్ కుమార్‌కు వైద్యం చేయించుకోవటానికి బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయుకుల ఎస్‌కె.గౌసుద్దీన్ శనివారం రాబోత్ కుమార్‌ను శనివారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కుమార్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. కారేపల్లిలో పేదలకు ఆపద వస్తే అపన్నహస్తం అందిస్తున్న గౌసుద్దీన్ సేవలను గ్రామస్తులు కొనియాడుతున్నారు. ఈకార్యక్రమంలో పాలిక రమేష్, ఖలీలుల్లాఖాన్, సుద్దా హుస్సేన్, షేక్ ఫిరోజ్, పాలిక కోటయ్య, లాలయ్య, సత్యం, రోబో తదితరులు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ ఆలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ కమిషనర్



**కారేపల్లి అక్టోబర్ 19 నినాదం న్యూస్**
కారేపల్లి మండల ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయాన్ని దేవదాయధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. సునిత, అమర్నాథ్ దంపతులు శనివారం సందర్శించారు. వీరికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా సందర్బంగా జరిగి జాతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, సాయిరాం శర్మ, అధికారులు పగడాల మోహన్‌కృష్ణ, మూడు మోహన్ చౌహన్, పర్సా లలిత్‌సాయి ఉన్నారు.

## జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఆళ్లపల్లి అక్టోబర్ 19 నినాదం న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలంలో జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్ట్ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకత్వం పిలుపులో భాగంగా శనివారం ఆళ్లపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ... ఇల్లందు మండలం ఆదాబ్ హైదరాబాద్ దినపత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న నిట్టా సుదర్శన్‌పై శుక్రవారం రాత్రి జరిగిన దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్) ఆళ్లపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు ఎటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న కావాలని కేసులు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వార్తలు సేకరించేందుకు ఏ ప్రాంతానికి వెళ్లిన, అడ్డగోలుగా కేసులు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకును నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై పోలీసు వారు దృష్టి సారించి తొందరపడి కేసులు పెట్టకుండా విచారణ జరిపించి కేసులు నమోదు చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరు దాడి చేయకుండా బెదిరింపులకు పాల్పడకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు వెంకటేశ్వర్లు, సత్యరాజు, సతీష్, మహమ్మద్ ఫయిాం, యోగి, సదానందచారి, ఖలీల్, శేఖర్, ప్రభాకర్, సీనియర్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి కోతి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# తడి చెత్తపై అవగాహన అవసరం

**• ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ మహా నగరంలో తడి చెత్తను ఎరువుగా మార్చ డంపై అవగాహన అవసరమని, వరంగల్ (పశ్చిమ) నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేం దర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం వారం వరంగల్‌లోని వెంకటేశ్వర గార్డెన్‌లో బల్దియా ఆధ్వర్యంలో ఆస్కి (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) సహకారంతో ఏర్పాటు చేసిన బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ అండ్ ప్రాసెస్ కార్యక్రమా నికి ఎమ్మెల్యే, మేయర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఏర్పాటు చేసిన సాంకేతికత (అవగాహన) స్టాళ్లను ప్రారంభించి ఆయా కంపెనీలు రూపొందించిన, యంత్రాల ద్వారా ప్రదర్శించిన సాంకేతిక పద్ధతులను పరిశీలించి, వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కమిషనర్, నగర మేయర్ మాట్లాడుతూ తడి చెత్తను సమర్థవంతంగా నిర్వహించడంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలో నగర ప్రజలు అవగాహన కల్పించుకొని స్వచ్ఛ వరంగల్‌గా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా ఆసుపత్రులు, హోటల్స్, అపార్ట్మెంట్ లలో ప్రతిరోజు వెలువడే బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను యంత్రాల ద్వారా ఎరువుగా,బయోగ్యాస్,విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియను ఈ ఎక్స్పోలో తెలుసుకొని వాటిని వినియోగించుకోని ఆర్థిక లాభాలు పొందాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిన విధంగా వరంగల్ నగరాన్ని స్వచ్ఛ నగరం పచ్చ నగరంగా తీర్చిదిద్దంలో భాగంగా శనివారం బల్దియా ఆధ్వర్యంలో ఆస్కి సహకారంతో తడి చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు నగరం నుండి వెలువడే 230 టన్నుల బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలు, ఇంటింటి నుండి వెలుపడే తడి చెత్తను కంపోస్ట్ చేసి యంత్రాల ద్వారా ఎరువుగా మార్చే ప్రక్రియను దేశం లోని వివిధ ప్రముఖ కంపెనీలు నిర్వహించిన ప్రదర్శ నపై ఆసుపత్రులు, హోటల్స్, అపార్ట్మెంట్ ల యజమా నులు అవగాహన కల్పించుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలో రెండు ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్లు, డ్రై రిసోర్స్ సెంటర్‌ల ద్వారా ప్రతిరోజు ఇంటి నుండి చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. దీనికి తోడుగా రాంపూర్ డంపింగ్ యార్డ్‌లో బయో మైనింగ్, అమ్మవారిపేటలో ఫికల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్వహిస్తున్నామన్నారు. నగర ప్రజల భాగస్వామ్యంతోనే తడి పొడి చెత్తను సమర్థవంతంగా నిర్వహించి ఎరువుగా మార్చుకోనుటకు బల్దియా ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి స్వయం సహాయక సంఘాల సభ్యులను, కాలనీ అసోసియేషన్‌లను భాగస్వాములు చేస్తూ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారం తో తడి చెత్త, ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. నగరంలోని పార్కులలో విండో కంపోస్ట్, నర్సరీలలోని వేస్టేజ్ ద్వారా వర్మి కంపోస్ట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటింటి నుండి తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించుటకు బల్దియా ద్వారా డస్ట్ బిన్‌లను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. వివిధ కంపెనీల ద్వారా తడి చెత్తను కంపోస్ట్ ప్రక్రియపై యంత్రాల ద్వారా వివరించడం జరిగిందని, అందులో అత్యున్నతమైన యంత్రాలను కొనుగోలు చేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. బల్క్ ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ సక్రమంగా అమలు చేసి పర్యావరానికి సమాజానికి మేలు చేసే ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. గృహాల్లో బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను అక్కడే ఎరువుగా మార్చుకునే పద్ధతిపై వప్రా కంపోస్టింగ్ కంపెనీ ప్రతినిధులు రూపొందించిన యంత్రం ద్వారా మెన్యూర్ (ఎరువు) మార్చుకునే విధానాన్ని ఆచరణా త్మకంగా వివరించారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీ లకు చెందిన ప్రతినిధులు బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను ఎరువుగా మార్చే క్రమంలో వారు రూపొందించిన విధా నాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, మానస రాంప్రసాద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, బయలజిస్ట్ మాధవరెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఏంహెచ్ఓ డా రాజేష్, అస్కీ ప్రతినిధులు రాజ్ మోహన్, అవినాష్ ప్రతిభ, కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళుతున్న జడ్జికి ఘనంగా వీడ్కోలు



**కోదాడ, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న జడ్జి శ్యాం సుందర్‌కు ఇటీవల సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి లభించింది. ఆయన్ను భువనగిరిలో సీనియర్ సివిల్ జడ్జిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన్ను శనివారం కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి మాట్లాడుతూ కోదాడలో మూడు సంవత్సరాల పాటు న్యాయమూర్తిగా పని చేసి అందరి అభిమానాన్ని చూరగొన్నారని ప్రశంసించారు. కక్షిదారులకు కౌన్సెలింగ్ చేస్తూ కేసు ల పరిష్కారంలో చొరవ చూపించారని అన్నారు. ఆయనకు పదోన్నతి లభించడం హర్షణీయం అని, భవిష్యత్తులో ఆయన మరిన్ని పదోన్నతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, కార్యవర్గం కోడూరు వెంకటేశ్వర రావు, మంద వెంకటేశ్వర్లు, హనుమంతు రాజు, హేమలత, దొడ్డ శ్రీధర్, నవీన్, సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వెజెల్ల రంగారావు, కాకర్ల వెంకటేశ్వర రావు, రామిషెట్టి రామకృష్ణ, పాలే టీ నాగేశ్వర రావు, రమజాన్ పాషా, సాధు శరత్ బాబు, తమ్మినేని హనుమంతు రావు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లం అర్థవంతమైన ఆరోపణలు మానుకోవాలి : కాంగ్రెస్

**కోదాడ (అనంతగిరి), అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**



మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీపై అర్థవంతమైన ఆరోపణలు మానుకోవాలని చనుపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి గురువయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ నాయకులు దాడి చేరనే ఆరోపణలను వారు ఖండించారు.గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరిపై దాడి చేయలేదని దాడులు చేసే ఆచారం,అక్రమ కేసులు బనాయించే సాంస్కృతి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. దాడి జరిగిందని తెలుపుతున్న వ్యక్తి నేర చరిత్ర కూడా తెలుసుకొని ఆరోపణలు చేస్తే బాగుంటుందని మాజీ ఎమ్మెల్యే కు సూచించారు. అనారోగ్య సమస్యతో ఆపరేషన్ జరిగిన వ్యక్తి పట్ల సానుభూతి తెలియపరచడం మానేసి కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మడం సిగ్గుచేటు అన్నారు. మాజీ శాసనసభ్యుడు అయ్యుండి వాస్తవాలు తెలియకుండా మాట్లాడటం దురదృష్టకరం అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా గతం నుండి ఆరోగ్య సమస్యతో ఆపరేషన్ జరిగిన వ్యక్తిపై దాడి జరిగిందని మల్లయ్య యాదవ్ మతిభ్రమించి మాట్లాడడం విచారకరం అన్నారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి

**- అందనామలపాడు గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు**
**- తల్లికి తలకోరివి పెట్టిన కూతురు**
**- నివాళులర్పించిన కిసాన్ పరివార్ సంస్థ టీం కోఆర్డినేటర్లు విష్ణు నాయక్, హరిబాబు**



**డోర్నకల్ /సీరోల్ అక్టోబర్ 19 (నినాదం న్యూస్ )**



మహబూబాద్ జిల్లా సీరోల్ మండలంలోని అందనామాలపాడు గ్రామంలో వ్యవసాయ భూమిలో పనిచేస్తుండగా పిడుగుపాటుకు పోతురాజు వెంకటమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలికి కొడుకులు లేకపోవడంతో చిన్నారి కూతురు తలకోరివి పెట్టడాని చూసిన గ్రామస్తులు కన్నీళ్లను ఆపుకోలేకపోయారు. కిసాన్ పరివార్ సంస్థ అధినేత నానవత్ భూపాల్ నాయక్, సీఈఓ డాక్టర్ వివేక్ మృతురాలి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. కిసాన్ పరివార్ సంస్థ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సీఈఓ డాక్టర్ వివేక్ ఆదేశానుసారం కిసాన్ పరివార్ మహబూబాబాద్ జిల్లా టీమ్ కోఆర్డినేటర్ హరిబాబు, సీరోలు మండల కోఆర్డినేటర్ బానోతు విష్ణు నాయక్ మృతురాలి పోతురాజు వెంకటమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారితోపాటు నాగటి భద్రయ్య,ఉప్పలయ్య,మేకల రాము, రామనబోయిన వీరబాబు,లింగరాజు,తేజ,రూప నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- కోదాడ ఆర్‌డిఒ సూర్యనారాయణ**

**కోదాడ (అనంతగిరి), అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ కోరారు. శనివారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం 2ను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిబంధనల మేరకు రైతులు తేమ లేకుండా ఐకెపి సెంటర్ కు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయిం చిన మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా వారు రైతులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హిమబిందు,ఏపీఎం లక్ష్మి,సీసీ లక్ష్మీ వివో ఒబి, ౦తులు కమిటీ సభ్యులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అదనపు షెడ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**• జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**




**జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో, (నినాదం):**
ములుగు జిల్లా మల్లంపల్లి, జంగాలపల్లి మార్కెట్‌లలో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మల్లంపల్లి మార్కెట్, జంగాలపల్లి మార్కెట్ అదనంగా నిర్మిస్తున్నషెడ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు మీద పేదవారు చిన్నచిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చేయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ నిర్మించుట జరుగుతుందని అన్నారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, చుట్టూ స్టెన్చ్ కొట్టించాలని అధికారులను సూచించారు. ఎంబి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతతో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు, ఏపిఓ రాజు, జేఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, పంచాయతీ సెక్రటరీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

**- నేడు నిరసన కార్యక్రమాలు**
**- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**



రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, బీఆర్ఎస్ రేపు అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కోదాడ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ... రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా అందిస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేడు కోదాడ నియోజకవర్గంలో ఉదయం 10 గంటలకు కోదాడ, అనంతగిరి, మునగాల, చిలుకూరు, నడిగూడెం, మోతే మండల కేంద్రాలలో రైతులు ,ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

## లైన్‌మెన్ యాదయ్యను సన్మానించిన గ్రామస్తులు



**చింతపల్లి , అక్టోబర్ 19(నినాదం న్యూస్)**
మండలంలోని తీదేడు(వెంకటంపేట)గ్రామ విద్యుత్ లైన్‌మెన్ వడ్లకొండ యాదయ్య బదిలీపై వెళ్లిన సందర్భంగా గ్రామ ప్రజలు యాదయ్యను శనివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ధరణిపతి రమణా రావు,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్‌లు మాట్లాడుతూ లైన్ మెన్ యాదయ్య గ్రామ ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారని అభినందించారు. ఈ కార్యక్రమములో రామావత్ శ్రీనివాస్ నాయక్,గంటల చంద్రమౌళి, మెండే రాములు,విద్యుత్ సిబ్బంది:శ్రీను,నరేష్,సర్వర్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 21 నుంచి అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు

**• జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 19 నినాదం న్యూస్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోపోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను ఈ నెల 21వ తేదీ నుంచి 31 వరకు నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ఒక ప్రకటనలో ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వ హణలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పోలీసుల విధులు, టెక్నాలజీ వినియోగం, రక్తదాన శిబిరాలు, ఓపెన హౌస్, అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, కొవ్వొత్తుల ర్యాలీ, సైకిల్ ర్యాలీ, మరికొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు .తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఇంటర్ విద్యార్థుల వరకు 'విచక్షణతో కూడిన మొబైల్ ఫోన వాడకం' అంశంపై, డిగ్రీ ఆపై విద్యార్థులకు 'తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో నా పాత్ర' అనే అంశాలపై, అలాగే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గురికి బహుమతులు అందజేస్తామన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో వివిధ కేటగిరిలో మూడు ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. అలాగే పబ్లిక్ స్థలాల్లో, పోలీసు అమరవీరుల గురించి తెలుపుతూ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధి లోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## పలిమేలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమిపూజ

**- ఒక్కొకటిగా నెరవేర్చుతున్న మంత్రి శ్రీధర్ బాబు హామీలు**



**పలిమేల అక్టోబర్ 19 (నినాదం న్యూస్ )**
ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పలిమేలలో శనివారం నాడు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పలిమెల మండలాన్ని సందర్శించి పలిమెల మండలానికి మంజూరి అయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత భవనాలకు కేటాయించిన స్థలాలను చదును చేపించి అట్టి స్థలాల యందు మార్కౌట్ ఇప్పించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సదర్ కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ మధుసూదన్, పిఆర్ ఈఈ, డిప్యూటీ ఈఈ, ఏఈ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి ప్రకాష్ రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీరామ్ రెడ్డి హాజరయ్యారు.

## ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కరించాలి

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య సూచిం చారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన ఎస్పీ శబరిష్, కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, రేణిగుంట్ల ప్రవీణ్ లతో కలిసి ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీ కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకో కూడదని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎంత మాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్, ఎస్పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే, ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శబరిష్ చక్కగా పని చేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భ ంగా ఛైర్మన్ వారిని అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటు న్నామ న్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. అంతకు ముందు ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎస్పీ శభరిష్ పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కలెక్టర్ కార్యాలయంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. సమావేశంలో డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, ఆర్డీఓ కె. సత్య పాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ, బిసి సంక్షేమ అధికారులు లక్ష్మణ్ నాయక్, రవిం దర్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా అధికా రులు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**కాగజ్ నగర్, అక్టోబర్ 19 (నినాదం న్యూస్ ):**
కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి- చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధర్వంలో ప్రతి మంగవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షల్లో ఎంపికైన క్యటరక్ట్ పేషంట్లను సొసైటీ ఖర్చులతో రవాణ, భోజనం సదుపాయం కల్పించి శనివారం 13 మందికి ఆపరేషన్ కోసు బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి పంపించిన కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో వేల మందికి ఆపరే షన్ చేయించామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ చేయించికొని లబ్ధి పొందిన వారు మరి కొంతమందినీ ప్రోత్సహించాలని కోరారు. ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌కు గుండా మల్లేష్ పేరు పెట్టాలి

**బెల్లంపల్లి అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**



షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ను ఎఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ ఎన్టిపిసి లోని జ్యోతిభవన్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయానికి సిపిఐ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గుండా మల్లేష్ పేరు నామకరణం చేయడం సముచితమని తెలిపారు. కూరగాయల మార్కెట్ కాలిపోయినప్పుడు గుండా మల్లేష్ తన స్వంత ఖర్చులతో కూరగాయల మార్కెట్ నిర్వాసితులకు నాడు షెడ్లు వేయించి ఆ మార్కెట్ ను పునః ప్రారంభించారని తెలిపారు. మార్కెట్ నిర్వాసితులకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నాను అని నిలబడ్డ మహనీయులు ఆయన అని తెలియజేశారు. కూరగాయల మార్కెట్ సముదాయానికి ఆయన పేరు పెట్టడం సమంజసమేనని షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు సానుకూలంగా స్పందించి, అందుకు సంబంధించిన అధికారులతో మాట్లాడి ఆయన పేరు పెట్టేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గ్రూప్ 1 అభ్యర్థులపై దాడి హేయమైన చర్య

**బెల్లంపల్లి అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**



గ్రూప్1అభ్యర్థులపై దాడి దుర్మార్గమైన చర్య అని టిఎన్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. గ్రూప్-1అభ్యర్థులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది దుర్మార గ్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. గ్రూప్-1అభ్యర్థుల ఆందోళనను పరిగణనలోకి తీసుకొని గ్రూప్-1వాయిదా వేసి జీవో నంబర్ 29రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 29ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీచార్జి హేయమైన చర్య అని, అరెస్టు చేసిన విద్యార్థులను గ్రూప్-1అభ్యర్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తేటతెల్లమైందని అన్నారు. హైదరాబాద్ లోని అశోక్ నగర్ చౌరస్తా నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు విద్యార్థులపై నిరుద్యోగులపై పోలీసులు చేసిన దాడికి రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించని పక్షంలో విద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## ఉచిత న్యాయ సహాయం, సలహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ విడుదల



**ఆసిఫాబాద్ అక్టోబర్ 19(నినాదం న్యూస్ ):**
జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ టోల్ ఫ్రీ నంబర్, వెబ్ సైట్ ల స్టికర్ లను శనివారం రోజున జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, ఆసిఫాబాద్ జిల్లా జాతీయ న్యాయ సేవధికార సంస్థ చైర్మన్ ఎం. వీ. రమేష్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తో కలసి విడుదల చేశారు. న్యాయ ఉచిత సహాయం, సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్ ను అవసరమైన వారు సద్వినియోగ పర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ జిల్లా జాతీయ న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి యువరాజా, బ్రహ్మ కుమారి సారిక, న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటీసీ కోర్సులతో ఉపాధి అవకాశాలు

### -కలెక్టర్ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 19( నినాదం న్యూస్):**
ఏటీసీ కోర్సుల ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువత ఉపాధి పొందే అవకాశాలున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు కలెక్టరేట్ లో ఎ.టి.సి కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, కోర్సుల ద్వారా మార్కెట్ లో యువతకు అందే ఉపాధి అవకాశాల గురించి టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అందించారు. పెద్దపల్లి ఐటిఐ ఎ.టి.సి కేంద్రంలో ఇప్పటివరకు ఎన్ని సీట్లు భర్తీ అయ్యాయనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలోని 6 కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోపు ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎ.టి.సి కోర్సుల ద్వారా యువత పొందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. వివిధ కోర్సుల సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ రఐటిఐ భవనం రెనోవేషన్ కు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తరగతి గదుల్లో లీకేజీలు ఉంటే వెంటనే వివరించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, తదితరులు లున్నారు.

# పేటలో అట్టహాసంగా సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

**- ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**





**నారాయణపేట జిల్లా ప్రతినిధి , (నినాదం న్యూస్ ) అక్టోబర్ 19:**
గ్రామీణ ప్రాంత క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయిలో విజేతలను చేసేందుకు సి.ఎం. కప్ ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్ర సమీపంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన క్రీడాజ్యోతి ర్యాలీ జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద ముగిసింది. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే నెలలో ప్రారంభం కానున్న సి.ఎం.కప్ క్రీడా పోటీలలో నారాయణపేట జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని ఆమె ఆకాంక్షించారు. నవంబర్ మొదటి వారంలో సి.ఎం కప్ క్రీడా పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులతో హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సీఎం కప్ ర్యాలీకి సంబంధించి ఈ నెల 21 న హైదరాబాద్ లో సెర్ మనీ ఉంటుందని ఆమె తెలిపారు. మన జిల్లాలో కొన్ని ప్రాంతాలలో క్రీడలకు చాలా పేరు ఉందని, రెజ్లింగ్ పోటీలలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు కూడా ఉన్నారని ఆమె చెప్పారు. ముఖ్యంగా క్రీడాకారులు ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని సానుకూలంగా పరిష్కరించుకుంటారన్నారు. జిల్లాకు చెందిన విద్యార్థులు తప్పకుండా ఈ క్రీడల్లో పాల్గొని నారాయణపేట కు రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలిపారు. తన చిన్న వయసులో అందరూ చదువుకుంటేనే ఉద్యోగాలు వస్తాయని అనేవారని, ఆటలాడితే రావనే అపోహ ఉండేదని, కానీ ఇప్పుడు చదువుకుంటేనే కాదు.. ఆటలాడితే( క్రీడా కోటలో) కూడా ఉద్యోగాలు వస్తాయని హిందీ నానుడి ని ఈ సందర్భంగా ఎస్పీ ఉదాహరించారు. సి.ఎం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, జిల్లా యువజన సర్వీసుల శాఖ సిబ్బంది సాయి కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల విద్యార్థిని , విద్యార్థులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.

## యువత అమరవీరుల ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**బెల్లంపల్లి అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
నేటి యువత అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు పిలుపునిచ్చారు. శనివారం బెల్లంపల్లి కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఎర్ర సూర్యుడు మాజీ శాసనసభ్యులు, అగ్ర నాయకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్16వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలను కలిగి కామ్రేడ్ సుందరయ్య బాటను ఎంచుకొని ఆనాడు పార్టీ ఆదేశానుసారం నర్సంపేట తరలివెళ్లి ఆదివాసి గిరిజనుల హక్కులకై నిరంతరం పోరాడుతున్న సమయంలో అక్కడున్న బూర్జువా, భూస్వామ్య గుండాలచే అనేకసార్లు హత్యాప్రయత్నాల నుండి బయటపడి అక్కడున్న ఉద్యమాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడని అన్నారు. అక్కడి కామ్రేడ్ లకు అండదండగా ఉంటు భూస్వాములు అనేకమంది వీరులను హత్యలు చేసి ఉద్యమాన్ని దెబ్బతీయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా ఓంకార్ ఎంసిపిఐ యు వీరులకు అండదండగా ఉంటు అటు పార్టీని, ఇటు ప్రజలను కాపాడుతు నర్సంపేట నియోజకవర్గం నుండి 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల గుండెలో



చిరస్థాయిగా నిలిచిన అమరజీవి, మృత్యుంజయుడు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం రాష్ట్రంలోని నలుమూలల ప్రతి గ్రామంలో ఆయన వర్ధంతిని ఈనెల 17నుండి 31వరకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రమేష్, సతీష్, తొగరి రాహుల్, అరుణ్, రాజు, శ్రీనివాస్, మంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాలు నిర్వహించాలని ఎసిపికి వినతిపత్రం

**బెల్లంపల్లి అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం బెల్లంపల్లిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ బెల్లంపల్లి ఎసిపి ఎ రవికుమార్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ నెల అక్టోబర్ 21న పోలీసు అమరుల ప్రాణాల త్యాగాల సంస్మరణలో భాగంగా ఫ్లాగ్ డే పురస్కరించుకొని10రోజుల వారోత్సవాలలో భాగంగా బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, ప్రసూతి స్త్రీలకు, కిడ్నీ డయాలసిస్ బాధితులకు, రోడ్ యాక్సిడెంట్ వారికి రక్తం కొరత తీవ్రంగా ఉంటుందని, వీరందరికీ ప్రతినెల1000 ప్యాకెట్ల రక్తం అవసరముందని, రక్తం దొరకక తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, రోడ్ యాక్సిడెంట్ బాదితులు, అత్యవసర శస్త్ర చికిత్స వారు రక్తం దొరకక చాలామంది మృత్యువుతో పోరాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీరందరి ప్రాణాలు కాపాడడానికి బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని తాండూర్, బెల్లంపల్లి, మందమర్రి పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా స్వచ్చంద రక్తదాన



శిబిరాలు నిర్వహించి తలసేమియా, సికిల్ సేల్ వ్యాధిగ్రస్తులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగుల ప్రాణాలు కాపాడడానికి మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఉచితంగా రక్తమందించే ఏకైక బ్లడ్ బ్యాంకు రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు అని పోలీస్ శాఖ అధికారులు రక్తదాన శిబిరాలు నిర్వహించి మంచిర్యాలలోని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు కు రక్తం యూనిట్ లను అందించాలని కోరారు.

## రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

**కోహెడ, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**



కాంగ్రెస్ పార్టీ అనాలోచిత వైఖరితో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని, రాష్ట్రంలో విద్యావ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆరోపించారు. శనివారం ఒక ప్రకటనలో సతీష్ కుమార్ ఈ విధంగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అనాలోచిత విధానాల వల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని విమర్శించారు. తెలంగాణలో విద్యావ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏ పార్టీ చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరని, పేద విద్యార్థులకు కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని మండిపడ్డారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడని, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి. విద్యార్థుల జీవితాలతో రేవంత్ సర్కార్ చెలగాటమాడుతోందని, విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించదని, కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి విద్యార్థులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర రాజధానిలో అశోక్ నగర్ ప్రాంతంలో గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలని కోరినందుకు అభ్యర్థులపై పోలీసుల దాష్టీకాన్ని ఖండించారు. గ్రూప్-1 అభ్యర్థులను హాస్టల్లోకి చొచ్చుకెళ్లి మరి అరెస్టులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గ్రూప్ వన్ పరీక్షను తక్షణమే అభ్యర్థుల కోరిక మేరకు పరీక్ష షెడ్యూల్ ను సవరించాలని డిమాండ్ చేశారు. వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినదించే గొంతులను పోలీసులు అత్యంత కర్కశంగా నొక్కేయడం సరి కాదన్నారు. కనీసం తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వకుండా అమానవీయంగా ప్రవర్తించడాన్ని ఖండించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ తో పాటు ప్రైవేటు కళాశాలల మెయింటెనెన్స్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్), అక్టోబర్ 19:**
నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరిపారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులపై సంబంధిత అధికారులను వివరణ కోరారు. దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరుగుతున్నడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మద్దూర్, కోస్గి మండలాలలోనే అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండడంపై ఆమె ఆ మండలాల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను సున్నితంగా హెచ్చరిస్తూ త్వరితగతిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి కిరణ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్ కు యాప్ లో ఉత్పన్నమవుతున్న సందేహాలను నివృత్తి చేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్ దశలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ



అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డి. పి. ఓ. కృష్ణ, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, మరికల్ ఎంపీడీవో పావని, మద్దూర్ , కోస్గి, నారాయణపేట, ధన్వాడ, మరికల్, నర్వ, ఊట్కూరు, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల ఆర్.ఐ.లు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతి ప్రధాని మోడీతోనే సాధ్యం

**చేవెళ్ళ, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):-**



భారత దేశ ప్రగతి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమని బీజేపీ మండలాధ్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ బడుగు, బలహీన వర్గాలు, పేదల సంక్షేమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుంతని, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. బీజేపీ సభ్యత్వ నమోదుకు 8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలుపాలని కోరారు.

## బొంకూరి కైలాసం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 19 నినాదం న్యూస్ :**
మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూర్ కైలాసం రెండో కుమారుడు సంతోష్ గత 4 రోజుల క్రితం అకాల మరణం చెందినారు. బొంకూరి కైలాసం కుటుంబ సభ్యులని శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సజ్జాద్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి, అంబేద్కర్ సంఘ%శీ% రాష్ట్ర జనరల్ సెక్రటరీ కుక్క చంద్రమోగిలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్వలా శ్రీను నిలకంటి కుమార్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో బోరు బావి మంజూరు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19 (నినాదం న్యూస్) :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ కైసర్ నగర్ ముస్లిం బొందల గడ్డ లో నూతన బోర్ వెల్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు ప్రత్యేక నిధులతో కొలను హనుమంత రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరు చేయించారు. ఈ పనులను డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ముస్లిం మత పెద్దల సమక్షంలో బోరు బావి తవ్వే పనులను ప్రారంభించారు. బోరు బావి పనులు ప్రారంభం అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ బొందల గడ్డలో నూతన బోరుబావి తవ్వించుటకు సహకరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డికి స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దునుల సంజీవరెడ్డి గారు, 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఎండి లాయక్, గౌస్ పాషా, సమీర్ ఖాన్, జలీల్ ఖాన్, సయ్యద్ షఫీ, మహమ్మద్ తోఫిక్, శ్రీనివాసరావు, గఫార్, ఆమేర్ అలీ, అజయ్, షబ్బీర్, బస్తీవాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్య కమిషన్ సభ్యురాలుగా కందాడి జ్యోత్స్న శివారెడ్డి నియామకం


**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19 (నినాదం న్యూస్) :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్న శివారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలుగా నియామకం చేశారు. జ్యోత్స్న శివారెడ్డి తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలుగా నియామకం కావడంతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ఆమె అభిమానులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జ్యోత్స్న శివారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం, ఇతర ముఖ్య నేతలు తనపై నమ్మకంతో తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలుగా నియామకం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అందుకు తగిన న్యాయం చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## రైతులు దళారులు నమ్మి మోసపోవద్దు

**కొల్చారం అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**



మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో టిపిసి సెంటర్ వరి కొనుగోలు కేంద్రాన్ని నేడు సహకార సంఘం డైరెక్టర్లు రైతుల సమక్షంలో లాంచనంగా ప్రారంభం చేయడం జరిగింది. కనుగోలు కేంద్రానికి పూలదండ కొబ్బరికాయలు కొట్టి ఫస్ట్ రైతు దూదేకుల షరీఫ్ గారి వరి ధాన్యాన్ని తూకం వేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రైతులందరూ సమన్వయంతో ఉండాలని సెంటర్ నిర్వాహకులకు సహకరించి ప్రతి రైతు కూడా తన వరి ధాన్యాన్ని తేమశాతం తగ్గిన తర్వాతనే సెంటర్ దగ్గరికి తీసుకురావాల్సిందిగా రైతులకు సూచన చేయడం జరిగింది. ఎందుకంటే వరి కొనుగోలు స్థలం చిన్నగా ఉన్నందున వచ్చిన వరి ధాన్యం ప్రతి రైతు ఆరబెట్టుకుంటే ఇక్కడ స్థలం సరిపోదు కాబట్టి ప్రతి రైతు ఇట్టి విషయంలో ప్రత్యేకంగా నిబంధనలు పాటించాలని రైతులకు సూచన చేయడం జరిగింది.

# బిల్లుల చెల్లింపులో జాప్యం.. నిలిచిపోయిన పనులు

- **కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్**



**కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం న్యూస్ ) :** మంజూరు పొందుటకు జిల్లా కలెక్టర్ ని శాసనసభ్యులు గంగుల కమలాకర్ కోరినారు. కరీంనగర్ నగరంలో గత ప్రభుత్వ సమయంలో పట్టణ ప్రగతి కార్యక్రమం ముఖ్యమంత్రి సహాయ నిధి నిధుల నుండి సమీకృత కూరగాయల మార్కెట్లను నిర్మించుటకు నిధులు మంజూరు చేయబడినవి. గత ప్రభుత్వ పాలనలో ప్రారంభించ బడి పూర్తి కావస్తున్న దశలో నూతన ప్రభుత్వం ఏర్పడినది. వాటికి చెల్లించవలసిన చెల్లింపులు జాప్యం వలన వలన పనులు నిలిచిపోయినవి. అట్టి పనులకు కావలసిన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు పొందుటకు జిల్లా కలెక్టర్ ని శాసనసభ్యులు గంగుల కమలాకర్ కోరినారు. వెంటనే తగు చర్యలు తీసుకొని పనులు ప్రారంభించాలని తెలిపినారు. కరీంనగర్లో ప్రతిష్టాత్మకం గా అత్యంత ఆధునిక కళాభవనం నిర్మించడానికి ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ ప్రాంగణంలో అమృత వర్షిని సాంస్కృతిక కళా భవనం నిర్మించుటకు ముఖ్యమంత్రి హామీనిధుల నుండి పట్టణ ప్రగతి నిధుల నుండి మంజూరు కాబడి పనులు ప్రారంభించబడినవి. కానీ పూర్తి కావస్తున్న దశలో నిధులు లేని కారణంగా అట్టి పనిని కూడా అధికారులు ఆపివేసినారు. కావున అట్టి పనిని కూడా వెంటనే ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకొనుటకు కోరినారు. కొత్తపల్లి మున్సిపల్ పరిధిలో గత మూడు దశాబ్దాల క్రితం ఎస్సీ బీసీ నిరుపేద కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడం అయినది. కానీ ఇప్పటివరకు ఆ కుటుంబాలు పట్టి స్థలాలలో నిర్మాణాలు చేపట్టబడలేదు. కావున వెంటనే ఇట్టి విషయమై అనిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణాలకు అనుమతించుటకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కలెక్టర్ను కోరారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేసిన పూర్వ విద్యార్థులు

- **34 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు**
- **10వేల విలువచేసే ప్యూరిఫైయర్ బహుకరణ**



**జమ్మికుంట, అక్టోబర్ 19 ( నినాదం న్యూస్) :** విద్యాబుద్ధులు నేర్చుకొని ఒక ఉన్నత హెూదాలో ఉన్న పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా మంచి నీరును శుద్ధి చేసే యంత్రాన్ని తాము చదువు కున్న పాఠశాల కు పూర్వ విద్యార్థులు బహుకరించారు... హుజురాబాద్ పట్టణంలోని బోర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990- 91 సంవత్సరంలో ఏడవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు తమ గుర్తుగా సుమారు పదివేల రూపాయల విలువచేసే మంచినీరు శుద్ధి చేసే యంత్రాన్ని, నాలుగు ప్లాస్టిక్ కుర్చీలు బహుమానంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకుని 34 సంవత్సరాల తర్వాత మంచినీటిని శుద్ధి చేసే యంత్రాన్ని బహుకరించిన పూర్వ విద్యార్థులను పాఠశాల పక్షాన అభినందించారు...ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బండ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు తోకల శివారెడ్డి, శ్రీనివాస్, పొలంపల్లి ఆదర్షన్ రెడ్డి, ఆంజనేయులు, రాజయ్య, నాగరాజు, పృథ్వీరాజ్ సింగ్, సరోజ, రేణుక , పూర్వ విద్యార్థులు రావుల వేణు, సంపంగి రాజేందర్, మంచికట్ల కోటిలింగం, ముక్క నరసింగం, జూపాక నరసింగం పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్ల సాధనకై టీఎన్జీవోల సంఘం ఉద్యమానికి సిద్ధం

- **ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం న్యూస్ ) :** ఆదివారం ఉదయం 11 గంటలకు టి ఎన్జీవో భవన్ లో రాష్ట్ర జేఏసీలో భాగస్వామ్య మైనటువంటి ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర జేఏసీలో భాగస్వామ్యులైనటువంటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ మీటింగ్ భవిష్యత్ కార్యాచరణ జేఏసీ ఏర్పాటు పై సుదీర్ఘ చర్చగలరు కావున జేఏసీ బాగస్వామ్య పక్షాలందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేయుచున్నాము తెలంగాణ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి సంఘం లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలియజేశారుబీ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కారం కోసం ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21 తేదీ రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్లైన్ చివరి తేది విధించడాన్ని కరీంనగర్ జిల్లా జేఏసీ పక్షాన స్వాగతిస్తున్నాం రోజు రోజుకు నిత్యవసరాల సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి కరెంటు బిల్లులు ఇంటి కిరాయిలు డీజిల్ పెట్రోల్ ధరలు పెరిగిపోతున్నాయి కానీ మా ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన కరువు బత్యం డి ఏ డియర్ నేస్ అలవెస్ ఆరు నెలలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణం గా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సంఘం క్ష్మణరావు,టీఎన్జీవో రాష్ట్ర నాయకు లు నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, టీజీవో నాయకులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, పట్టణ అధ్యక్ష కార్యద ర్శులు సర్దార్ హరిమిందర్ సింగ్, సుమంత్ రావు,రూరల్ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ భరద్వాజ్, రెళ్ల కిషన్, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు పోల్ కిషన్, నాగరాజు, కామ సతీష్, సందీప్, ప్రభాకర్, నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, డ్రైవర్స్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్‌నగర్ మాజీ సర్పంచ్ మృతి



**జగిత్యాల, అక్టోబర్19 (నినాదం న్యూస్):** జగిత్యాల మండలం తారకరామా నగర్ అర్బన్ కాలనీ మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్ (50) కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ ను హైదరాబాదు కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీనివాస్ సర్పంచ్ పదవి కాలం అనంతరం ఆయన భార్య శారద రెండు పర్యాయాలు టి ఆర్ నగర్ కు సర్పంచ్ గా పని చేశారు. జగిత్యాల పట్టణం ద్వారకా నగర్ కు చెందిన కొండ శ్రీనివాస్ ఏబీవీపీలో చురుకైన విద్యార్థిగా పనిచేశారు. ఆయన ఆకస్మిక మరణ వార్త తెలుసుకున్న పూర్వ ఎబివిపి విద్యార్థులు, సన్నిహితులు, పెద్ద ఎత్తున టి ఆర్ నగర్ కు తరలివచ్చి శ్రీనివాస్ పార్థివ దేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం వెలిబుచ్చారు. కాగా శ్రీనివాస్ కు భార్య శారద తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## పట్టభద్రుల ఉజ్వల భవిష్యత్‌కు తోడ్పాటునందిస్తా..

- **పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం న్యూస్ ) :** పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం వచ్చే విధంగా ప్రణాళికలను రూపొందించి అమలు చేయడానికి కృషి చేయడంతో పాటు వారికి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఉంటానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి నేడు కరీంనగర్లో పలు పాఠశాలలను మరియు కళాశాలలను సందర్శించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పలు ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొని మాట్లాడి రానున్నటువంటి పట్టభద్రుల శాసనసభ శాసనమండలి ఎన్నికలలో ప్రతి ఒక్క అర్హత కలిగిన పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని సామాజిక వాతావరణాన్ని నెలకొల్పి అభివృద్ధికి అండగా నిలవాలని ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి తోడ్పాటు అందించే విధంగా ఎదగాలని కోరారు. ప్రస్తుత సమాజంలో పట్టభద్రులకు ఉద్యోగాల కల్పన విషయంలో ఆలస్యం జరిగిన వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తానని వారికి ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పారు.ప్రవేట్ యాజమాన్యాలతో మాట్లాడి పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను జారీ చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. విద్యారంగంలో నూతన ఉరవడిని తీసుకొచ్చే అవసరం ఎంతగానో ఉందని చెప్పారు. విద్యను వ్యాపారం చేయకుండా సమాజ అభివృద్ధికై వ్యాప్తి చేయాలని కోరారు.వచ్చే జూన్ మాసంలో ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ మరియు మెదక్ నియోజకవర్గాలలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి తరఫున ఉచిత కోచింగ్ శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తానని చెప్పారు. అదేవిధంగా పోటీ పరీక్షల ఆశావాహుల సౌకర్యార్థమై ఈ దీపావళి పర్వదినాన ప్రత్యేక ఆప్ ను ప్రవేశ పెట్టడం జరుగు తుందని ఆశావాహులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ఉద్యోగ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు సూచించారు. ఉత్తర తెలంగాణను అన్ని రంగాలను అగ్రగామిగా నిలిపి హైదరాబాద్కు దీటుగా అభివృద్ధి పరిచి ఆర్థిక వనరులను పెంపొందించడంలో కీలకంగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమాలలో పలు విద్యాసంస్థల యజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ రవీందర్ సింగ్‌కు మద్దతుగా పట్టభద్రుల పాదయాత్ర




**కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం న్యూస్) :** శాతవాహన విద్యార్థి జేఏసి కరీంనగర్ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి కొండగట్టు అంజనేయ స్వామి వారి ఆలయం వరకు శాతవాహన స్టూడెంట్ జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ చెన్నమల్ల చైతన్య ఆధ్వర్యంలో పాదయాత్ర చేయడం జరిగింది. ఈ పాదయాత్ర ను వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుడు కెమసారం తిరుపతి, సర్దార్ సోహాన్ సింగ్ లు వారికి పూలమాలలు వేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ,సర్దార్ రవీందర్ సింగ్ గెలుపుకోసం కరీంనగర్ లోని వేంకటేశ్వర స్వామివారి ఆలయం నుండి కొండగట్టు అంజనేయ స్వామి ఆలయం వరకు తెలంగాణ లోని నాలుగు యూనివర్సిటీల విద్యార్థులు ఈ పాదయాత్ర చేపట్టినాము. సర్దార్ రవీందర్ సింగ్ గతంలో కరీంనగర్ మేయర్గా నగర అభివృద్ధి కోసం స్మార్ట్ సిటీ, ఒక్క రూపాయికే అంతక్రియలు, ఒక్క రూపాయికే ఇంటింటికి మంచినీళ్ళ నల్ల, రూపాయికే న్యాప్కిన్స్, పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి ప్రసాదం, రూపాయితో వివిధ పథకాల సృష్టికర్తగా పేరు తెచ్చుకున్నారని వారిని మనం ఎమ్మెల్సీగా గెలిపించుకుంటే ఈ నియోజకవర్గం పరిధిలో ఉన్న పట్టభద్రులకు ఒకే ఒక్క రూపాయితో హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రజా వ్యతిరేక విధానలతో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ని నెరవేర్చడం లేదని అలంటి సమయంలో ఇప్పుడు ఈ పట్టభద్రులు నియోజకవర్గం నుండి ప్రశ్నించే గొంతుకగా సర్దార్ రవీందర్ సింగ్ గెలిపించుకుంటే ప్రతిపక్ష పార్టీ సభ్యుడిగా ప్రభుత్వంతో నిరుద్యోగుల, పట్టభద్రులు సమస్యల మీద పోరాటం చేస్తాడని వారు అన్నారు. పట్టభద్రులందరూ మీ ఓట్లు నమోదు చేసుకుని సర్దార్ రవీందర్ సింగ్ కు మీ తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి కోరుతూ మా పాదయాత్ర సాగుందని వారు అన్నారు. ఈ పాదయాత్రలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తవుటు మురళి, గొట్టం మహేష్, పొన్నం అనీల్ గౌడ్ కొత్తకొండ శ్రావణ్, రాము, యూనివర్సిటీల జేఏసీ నాయకులు అరుణ్ కుమార్, సత్యనారాయణ, రాము యాదవ్, నైతే మహేష్, బండ అశోక్, భారతం అఖిల్, బోడ కుంటి రమేష్, గడ్డమీద రాజశేఖర్,సాయినాయక్, తాళ్ల రాకేష్, ములకల విజయ్, శివ పవన్, సుధీర్, వంశీ, అనిల్, శ్రీకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

- **ఉద్యోగుల సమస్యల పరిష్కరించడం కొరకు పోరాడుతా**
- **యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి**



**కరీంనగర్, అక్టోబర్ 19(నినాదం న్యూస్) :** ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన, వాంకిడి, జైనూర్ తదితర ప్రాంతాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పర్యటించారు. మొదట ఆసిఫాబాద్ జిల్లా కోర్టుని సందర్శించి, అక్కడ ఉన్నటువంటి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి ని, సీనియర్ అడ్వకేట్లని, ఇతర అడ్వకేట్ ల అందరితోటి కూడా మాట్లాడి వారి యొక్క సమస్యలను సావధానంగా విని, తర్వాత వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, వారి ప్రతి ఒక్క సమస్యని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తన శాయిశక్తుల కృషి చేస్తానని మాట ఇచ్చారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 41ఏ ని రద్దు చేయడంలో పూర్తి సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు, అంతేకాకుండా న్యాయవాదులు అనేక రకాలైనటువంటి ఒత్తిడిలను, బెదిరింపులను ఎదుర్కొంటూ ఉంటారు కాబట్టి వారి రక్షణకి తాను పూర్తిగా కట్టుబడి ఉంటానని, వారి రక్షణ కోసం అవసరమైనటువంటి చర్యలని చేపట్టేలా ప్రభుత్వంతో చర్చించి రక్షణను కల్పిస్తానని తెలియజేశారు. అంతేకాకుండా జూనియర్ అడ్వకేట్లకు స్టైఫండ్ ఇచ్చే విధంగా ప్రభుత్వం తోటి చర్చించి పరిష్కరిస్తానని తెలియజేశారు. ఆ తర్వాత అనేక ప్రైవేటు విద్యాసంస్థలను, ప్రభుత్వ గురుకులాలను, మోడల్ స్కూల్ లను కలిసి అక్కడ ఉన్నటువంటి బోధన,బోధనేతర సిబ్బంది తోటి వారి సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా ఉద్యోగస్తులకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తానని హామీ ఇచ్చారు అలాగే ఫీజు రీయంబర్స్మెంట్ విషయములో అనేక రకాలైన ఇబ్బందులని యాజమాన్యాలు ఎదుర్కొంటున్నాయి. అదేవిధంగా విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలు అందక వారు కూడా అనేక రకాలైనటువంటి ఇబ్బందులని ఎదుర్కొంటున్నారు. మరి అటు యాజమాన్యాలకు, ఇటు విద్యార్థులకు వెంటనే స్కాలర్షిప్స్ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్నటువంటి బోధన, బోధనేతర సిబ్బందికి 10 లక్షల రూపాయల ఆరోగ్య భీమా జీవిత బీమా వచ్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోటి చర్చించి చర్చిస్తానని తెలియజేశారు. అంతేకాకుండా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి తో పాటు, ప్రతి సంవత్సరం జాబ్ కాలండర్స్ వచ్చే విధంగా, త్వరితగతిన ఉద్యోగ నియామకాలు జరిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోటి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరైతే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో తమ ఓటుని నమోదు చేసుకోలేదో వారిని వెంటనే నమోదు చేసుకోవాలని, తనకి తమ సంపూర్ణ మద్దతుని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తో పాటు పెద్దపల్లి కిషన్ రావు ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ , ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు భూషణం , ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి రాజేంద్రప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరావు , మంచిర్యాల జిల్లా ట్రస్మా మాజీ అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు ఆసిఫాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో మైనర్ బాలిక కిడ్నాప్

- **పోలీసులను ఆశ్రయించిన బాలిక కుటుంబ సభ్యులు**




**జమ్మికుంట, అక్టోబర్ 19 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన ఓ మైనర్ బాలికని సమీపంలోనే నివసించే శేఖర్ అనే వ్యక్తి కిడ్నాప్ చేసినట్లు స్థానికులు తెలిపారు. సాయిలు- కోమల అనే దంపతుల కుమార్తె నిన్న సాయంత్రం కిరాణం షాప్ కు వెళ్లి వస్తానని ఇంట్లో నుండి బయటకు వెళ్లగ.. బయట అప్పటికే బాలిక కోసం కాచుకొని కూర్చున్న శేఖర్... కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినట్లు స్థానికులు ఆరోపించారు. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న ఆమెను శేఖర్ అనే వ్యక్తి భార్య పిల్లలు ఉండగా మైనర్ బాలికను మాయమాటలు చెప్పి ప్రలోభ పెట్టి కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. నేటి ఉదయం వరకు కుమార్తె ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన ఆమె తల్లిదండ్రులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో శేఖర్ పై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పోలీసులు శేఖర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. కనిపించకుండా పోయిన బాలిక ఆచూకీ తెలిసినట్లయితే హుజురాబాద్ సిఐ కి కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల, అక్టోబర్ 19(నినాదం న్యూస్):** పట్టణానికి చెందిన ముగ్గురు ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన మూడు లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,నాయకులు ఆడువల గటవ లక్ష్మణ్, కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్,పద్మ శేఖర్, రజి, నాయకులు మనాల కిషన్, ధుమల రాజ్ కుమార్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, జిలాని, దాసరి ప్రవీణ్, గుమ్ముల అంజయ్య, రాజేశం, నాయకులు పాల్గొన్నారు.

## 100 డయల్‌కు స్పందించిన పోలీసులు

- **యువకుడి ప్రాణాలను కాపాడిన హోంగార్డులు**
- **అభినందించిన సీఐ వరగంటి రవి**



**జమ్మికుంట, అక్టోబర్ 19 (నినాదం న్యూస్) :** జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన 21 సంవత్సరాల యువకుడిని కాపాడి వారి కుటుంబ సభ్యులకు అప్పగించి మానవత్వాన్ని చాటుకున్న జమ్మికుంట పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెూంగార్డులు. వివరాల్లోకి వెళితే, కేశవపట్నం మండలం, కొత్తగట్టు గ్రామానికి చెందిన అంబాల రాహుల్ (21) అనే యువకుడు నేను ఆత్మహత్య చేసుకుంటు న్నాను అని కుటుంబ సభ్యులకు తెలిపి ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ సమీపానికి చేరుకున్నారు. ఈ విషయం తెలిసిన రాహుల్ బావ మొలుగూరి శ్రీధర్ హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. స్పందించిన శ్రీధర్ వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి విషయం తెలుపగానే ఆ విషయాన్ని జమ్మికుంట పోలీసులకు సమాచారం అందించారు. సుమారు రాత్రి 11 గంటల ప్రాంతంలో ఈ విషయాన్ని తెలుసుకున్న జమ్మికుంట పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెూంగార్డులు ఆనంద్ విజేందర్ లు హుటాహుటిన బిసిగి రైల్వే స్టేషన్ సమీపంలో రాత్రిపూట వెతకగా రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి ఒక యువకుడు కూర్చొని కనబడగా వెంటనే స్పందించిన హెూంగార్డులు ఆ యువకుడిని తీసుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం ఆ యువకుడు తెలిపిన వివరాల ప్రకారం కేశపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన అంబాల పోచయ్య యువకుడి తండ్రిని పిలిచి వారికి అప్పగించారు. అర్ధరాత్రి సమయంలో వచ్చిన ఫోన్ కాల్ కు స్పందించి క్షణిక ఆవేశంలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన రాహుల్ ను వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం అప్పగించడం జరిగిందని వారు తెలిపారు. 100 నెంబర్ కు వచ్చిన ఫోన్ కాల్ కు స్పందించి రెండు ప్రాణాన్ని కాపాడిన హెూంగార్డులు ఆనంద్ విజేందర్ లను పట్టణ సీఐ వరగంటి రవి అభినందించారు.

## అధికారుల పనితీరును అభినందించిన కళాకారులు


- **కరీంనగర్ కళాభారతికి పూర్వ వైభవం**
- **కళాకారులలో పునర్జీవం పోసిన అధికారులు**
- **జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపిన కళాకారులు**



**జమ్మికుంట,అక్టోబర్ 19 ( నినాదం న్యూస్) :** కళలకు కాణాచి అయిన కరీంనగర్ జిల్లా కళాభారితిని తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి మున్సిపల్ అధికారులకు మేయర్ కి హుజురాబాద్ కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు.. ఎందరో కళాకారులకు పురిటి గడ్డగా ఉన్న కరీంనగర్ కళాభారతి అక్కడి నుండే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కళాకారులు ఆ వేదిక మీదనే తమ కళా ప్రయాణాన్ని ప్రారంభించరాని గుర్తు చేసుకున్నారు..తెలంగాణ రాష్ట్రంలోని కలల నిర్వహణలో ప్రథమ స్థానంలో ఉన్న కరీంనగర్ జిల్లా కళాభారతి లైట్ల గోదాముగా మార్చడంతో కలల ప్రోత్సహించడానికి నిర్వాహణ సంస్థలు ముందుకు రాకపోవడం తో ఓపెన్ థియేటర్ లో కూడా కూల్చివేయడంతో కళాకారులు తమ ప్రదర్శనను చిన్న వేదికలకు పరిమితం చేసుకున్నారు.. నాటకాలకు శాపంగా మారిన పరిస్థితుల నుండి తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అధికారులు పూనుకోవడం సర్వత్రా కళాకారులలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.. త్వరత గతిని అన్ని హంగులతో కరీంనగర్ పట్టణ ప్రజలకు కరీంనగర్ జిల్లా ప్రజలకు నగర నడిబొడ్డున ఉన్న కళాభారతిని కాంతివంతం చేయాలని కళాకారుల కోరుతున్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వృత్తి కళాకారుల సమైక్య అధ్యక్షుడు జి కృపాదానం ఉపాధ్యక్షులు కనకం రమణయ్య, జిల్లా అధ్యక్షులు సల్వాజి ప్రవీణ్, నిర్వహణ అధ్యక్షులు వి గోపాల్ రావు, హుజురాబాద్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విష్ణుదాస్, గోపాల్ రావు, కెడి రాజు,అనిల్ కుమార్,రమేష్, సుధాకర్,రాంనారాయణ గౌడ్,రాజన్న, సదానందం,నటరాజ్,.బంగారం,కిషన్,బాబు రావు,డప్పు సురష్,తిరుపతి పాల్గొన్నారు.

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సంఘటనపై సమగ్ర విచారణ జరపాలి

- **బాధ్యుల పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము**



**జమ్మికుంట, అక్టోబర్ 19 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది అందించే వైద్య సేవలు గిట్టని ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ ఆసుపత్రి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూర్ రాము ఆరోపించారు..హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం 8నెలల మృత ఆడ శిశువు లభ్యం పై చోటు చేసుకున్న సంఘటన వివరాలు హాస్పటల్ సూపరిండెంట్ ని అన్ని విషయాలు కూలంకషంగా మాట్లాడి అడిగి తెలుసుకున్నానని అన్నారు..ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నియోజకవర్గం తో పాటు పరిసర 10 మండలాల నుండి ప్రతినిత్యం వందలాదిమంది రోగులు ఆసుపత్రికి వస్తారని, వారికి ఉచిత వైద్య సేవలు,మందులు అందించడం జీర్ణించుకోలేని ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యాలే బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో జరిగిన సంఘటనపై జిల్లా అధికారులు పోలీసులు సిబ్బంది తో పాటు సిసి ఫుటేజ్ సమాచారం తో సమగ్ర విచారణ జరిపి బాధ్యులు ఎంత పెద్దవారు అయినా వారి పైన చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని చెల్పూరి రాము కోరారు..

## కేంద్ర మంత్రి బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికం


- **నిరుద్యోగ సమస్యలపై మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదు**
- **బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు కొట్టె మురళీకృష్ణ**



**కరీంనగర్, అక్టోబర్19 (నినాదం న్యూస్) :** నిరుద్యోగులకు సంఘీభావంగా గ్రూపు వన్ అభ్యర్థులకు మద్దతు తెలిపిన కేంద్ర మంత్రిని అక్రమంగా అరెస్టు చేయడం, రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు నిరుద్యోగుల పాలిట శాపంగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అవగాహన రాహిత్యంతో వివిధ వర్గాల ప్రజలు వేలమంది రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడే అర్హత మాజీ మంత్రి కేటీఆర్ కు లేదు అధికారంలో ఉన్నామని భ్రమలోను అహంకారంతో మాట్లాడుతున్న కేటీఆర్,జీవో నెంబర్ 29 ద్వారా నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుంది. జీవో నెంబర్ 29 ని రద్దు చేయాలనే డిమాండ్ న్యాయబద్ధమే ఉద్యోగాల ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. గ్రూప్ 1 బాధితులకు న్యాయం చేయాలి. ప్రభుత్వం వారితో చర్చలు జరపాలి. గ్రూప్ 1 పరీక్షలను వెంటనే రీ షెడ్యూల్ చేయాలి. రిజర్వేషన్లను రద్దుచేసి బడుగు బలహీన వర్గాల నిరుపేద నిరుద్యోగుల పొట్ట కొట్టడమే లక్ష్యంగా జీవో నెంబర్ 29 ని తీసుకొని వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

# ఫోన్‌ల వల్ల పిల్లలకు ఎలాంటి సమస్యలో తెలుసా?

### అధ్యయనంలో షాకింగ్ విషయాలు!



నేటి పిల్లలకు మొబైల్ ఫోన్ ఇస్తే చాలు ఇంకేమీ అక్కర్లేదు. రోజంతా కార్టూన్ వీడియోలు, గేమ్స్‌తోనే గడిపేస్తుంటారు. తల్లితండ్రులు తమ పనులు చేసుకునేందుకు చిన్నప్పటి నుంచి పిల్లలకు మొబైళ్లను అలవాటు చేస్తున్నారు. దీంతో పిల్లలకు స్మార్ట్ ఫోన్ అనేది ఒక వ్యసనంగా మారిపోయింది. అయితే పిల్లలు పదేపదే ఫోన్ వాడటం వల్ల మంచికంటే చెడు ఎక్కువ జరుగుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. స్క్రీన్ టైం పెరగడంతోపాటు ఊబకాయంతో బాధపడే పిల్లల సంఖ్య కూడా పెరుగుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. యువతలో ఊబకాయం సమస్య చాలా ఎక్కువగా ఉంది. రోజంతా మొబైల్ ఫోన్లు చూడటం వల్ల క్రీడల్లోనూ విముఖత కనిపిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మొబైల్ స్క్రీన్ ఎక్కువ సేపు చూడటం వల్ల పిల్లలకు ప్రమాదమేనంటున్నారు నిపుణులు. ఆడుకునే సమయం ఫోన్‌లకు బానిస కావడం వల్ల పిల్లల శారీరక శ్రమ తగ్గుతోంది. ఫలితంగా, అదనపు శరీర కొవ్వును తొలగించడం సాధ్యం కాదు. అది శరీరంలోనే ఉంటుంది. బరువు పెరగడానికి కారణమవుతుంది. స్థూలకాయం వంటి వ్యాధుల బారిన పడకుండా పిల్లలను దూరం చేయాలంటే కనీసం 60 నిమిషాల పాటు క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాల్సిందేనని వైద్యులు చెబుతున్నారు. అధిక మొబైల్ వాడకం అనేది పిల్లల అభివృద్ధిపై సానుకూల, ప్రతికూల ప్రభావాలను చూపుతుందని ఏఎం మెడికల్ సెంటర్ పీడియాట్రిషియన్ జయతి సేన్‌గుప్తా చెబుతున్నారు. మొబైల్ ద్వారా చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఏది ఏమైనప్పటికీ, ఎక్కువ కాలం మొబైల్ చూడటం ప్రతికూల ప్రభావాలు సానుకూలతలను అధిగమిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. మీరు ఒక రోజులో మొబైల్ ఫోన్ ముందు గడిపే సమయం మీ పనితీరు, మానసిక స్థితి లేదా అభ్యాసంపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది పిల్లల భాషా అభివృద్ధిని కూడా ప్రభావితం చేస్తుందంటున్నారు. టీవీ లేదా మొబైల్ స్క్రీన్‌ల ముందు ఎక్కువ సమయం గడిపే తల్లిదండ్రులు వారి పిల్లలకు అదే అలవాటు చేసేస్తున్నారని అధ్యయనం గుర్తించింది.. ఈ అలవాటు తర్వాత ఊబకాయం, నిద్ర సమస్యలు, నిరాశ, ఆందోళనకు దారితీస్తుంది. గత 3 దశాబ్దాలలో యునైటెడ్ స్టేట్స్‌లో ఊబకాయం పిల్లలు కౌమారదశలో దాదాపు మూడు రెట్లు పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి. యునైటెడ్ స్టేట్స్‌లో పిల్లలలో ఊబకాయం రేటు దాదాపు 17 శాతం. ముఖ్యంగా టీవీ చూడటం వల్ల పిల్లలు అధిక బరువు, స్థూలకాయులుగా మారే ప్రమాదం రెట్టింపు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే తల్లిదండ్రులు పిల్లలను మొబైల్, టీవీలకు అతుక్కుపోకుండా చూడాలని సూచిస్తున్నారు.



# ఔషధ గుణం.. అమృత ఫలం

అవని

- సీజనల్ ఫ్రూట్ సీతాఫలం
- ప్రకృతి ప్రసాదించిన వరం
- మధురం.. రుచి అమోఘం
- ఇది పేదోడి ఆపిల్‌గా పేరు
- నిరుపేదలకు సీజనల్ ఉపాధి

**జయశంకర్, భూపాలపల్లి బ్యూరో, (నినాదం) :** సీతాఫలం.. ఈ మాట వింటేనే నోరూరిపోతుంది. ఈ పండులో తీయదనంతో పాటు... పుష్కలమైన పోషకాలు కూడా ఉన్నాయి. దీన్ని తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ పండు పలు రకాలుగా ఉపయోగపడుతుంది. ఆకులు, బెరడు ఉపయోగిస్తే తలనొప్పి, పంటినొప్పి మటుమాయం అవుతాయి. ఈ పండులో మాంసకృత్తులు, పీచు పదార్థాలు, ఖనిజ లవణాలు, విటమిన్లు శరీరానికి బలాన్ని ఇచ్చే కొవ్వు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. **అందుకే సీతాఫలాన్ని పేదోడి ఆపిల్‌గా కూడా పిలుస్తారు.**

**సీతాఫలంతో ఉపయోగాలు..**

– సీతాఫలం పండులో ఉండే విటమిన్ 'ఏ' జుట్టు, కళ్ళతో పాటు చర్మాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.
– ఇందులో ఉన్న మెగ్నీషియం కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది.
గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది.
సీతాఫలం ఎక్కువ మొత్తంలో పీచు పదార్థాన్ని కలిగి ఉండి జీర్ణక్రియలో ఉపయోగపడుతుంది.
– తినేందుకు కాదు.. సీతాఫలం గుజ్జును చర్మంపై పుండ్లు ఏర్పడినప్పుడు బొబ్బలు ఎక్కినప్పుడు రాసుకుంటే ఉపశమనం కలుగుతుంది.
– సీతాఫలాన్ని ఎండబెట్టి పొడి చేసి డయేరియా డీసెంట్రీల బారిన పడినపుడు దాన్ని ఔషధంగా వాడవచ్చు. ఎనీమియాకు కూడా ఇది మంచి మందు అని చెప్పవచ్చు.
– సీతాఫలం గింజలు పురుగుల నివారణకు పనిచేస్తాయి.

సీజనల్‌గా దొరికే ఈ పండును తినడానికి ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. శీతాకాలం వచ్చిందంటే చాలు.. చాలా మందికి సీతాఫలం గుర్తుకొస్తుంది. ఇవి అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు సీజనల్?గా లభిస్తాయి. ప్రస్తుతం మార్కెట్?లో సీతాఫలం పండు ధర రూ. 20 నుంచి రూ. 30 వరకు పలుకుతోంది. అయినా వీటి ప్రాముఖ్యత తెలిసిన వారు కొనుగోలు చేయడానికి వెనకాడటం లేదు. ఈ పండ్లు సేకరించి వేలాది మంది కుటుంబాలు ఉపాధి పొందుతారు. ప్రస్తుతం సీతాఫలాలు మార్కెట్లోకి వస్తున్నాయి.

**ప్రకృతి ప్రసాదించిన వరం..**

సీతాఫలం ప్రకృతి వరం లాంటింది. ప్రకృతి సిద్ధంగా లభించే ఇవి ఏటా జూన్, జూలై, ఆగస్టు నెలలో కురిసిన వర్షాలకు గుట్టలు, చెరువుల కట్టలు, అడవులు తదితర ప్రాంతాల్లో సీతాఫలాల చెట్లు పూతకు వస్తాయి. ఎరువులు, రసాయనాలు లేకుండా సహజ సిద్ధంగా ఈ పండ్లు పక్వానికి వస్తాయి. చెట్ల మీద పండిన పండ్లు చాలా రుచిగా ఉంటాయి. ఇందులో పోషక విలువలు చాలా ఉన్నాయి. ప్రకృతి సిద్ధమైన ఖనిజ లవణాలు, ప్రక్టోజా, కార్బోహైడ్రేట్లు వీటిలో సమృద్ధిగా లభిస్తాయి. పోషకాలు రక్తంలో కలిసిపోయి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. జలుబు, దగ్గు, ఆయాసం ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది.

**పిల్లలకు ప్రియమైంది..**

ఈ సీజన్?లో లభించే సీతాఫలం అంటే పిల్లలకు ఎంతో ఇష్టం. ఈ పండు తీపిగా ఎంతో రుచిగా ఉండడంతో పిల్లలు మారాం చేయకుండా ఇష్టపడి తింటారు. ఇవి పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండును ప్రతి ఒక్కరు తినాలని వైద్యులు చెబుతున్నారు. పిల్లలు, వృద్ధులు, యువకులు ఎవరైనా సరే ఈ పండ్లను తింటే చాలా మంచిదని చెబుతున్నారు.

**100 గ్రాముల సీతాఫలంలో లభించే పోషకాలు**

శక్తి: 190 కేలరీలు
కొవ్వు: 0.6 గ్రాములు
మాంసకృత్తులు: 1.7 గ్రాములు
కార్బోహైడ్రేట్లు: 25. 2 గ్రాములు
ముడిపీచు: 9 గ్రాములు
కాల్షియం: 17 మిల్లీ గ్రాములు
పాస్పరస్: 47 మిల్లీ గ్రాములు
ఇనుము: 1.5 మిల్లీ గ్రాములు
పొటాషియం: 982 మిల్లీ గ్రాములు
పిండిపదార్థాలు: 1.7 గ్రాములతో పాటు బి, సి విటమిన్లు ఉంటాయి.

**ఔషధ గుణాలున్న ఫలం..**

సీతాఫలం తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చెట్ల పసర్లతో మర్దన చేస్తే తలనొప్పి మటుమాయం అవుతుంది. బేరెడు రసం పంటి నొప్పులను దూరం చేస్తుందని ఆయుర్వేదం చెబుతుంది. దీనిలో రక్తంలో హిమోగ్లోబిన్ తయారీకి అవసరమైన రాగి పుష్కలంగా ఉంటుంది. సీతాఫలాన్ని విటమిన్ సి స్టోర్?హౌస్ అని పిలుస్తారు. ఈ పండు ఔషధ ఫలంగా పిలువబడుతుంది.

**ఏటా వేలాది కుటుంబాలకు ఉపాధి..**

తెలంగాణలోని పలు జిల్లాల్లో గిరిజనులు సీతాఫలం సేకరించి అనేక కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. ఉమ్మడి వరంగల్? జిల్లా వ్యాప్తంగా పలు గిరిజన గ్రామాల్లో గిరిజనులు సీతాఫలాలు సేకరించి పట్టణ ప్రాంతాల్లో అమ్ముకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు సీతాఫలం ఉపాధిగా మారింది. దీంతో కూలీలకు చేతినిండా పని దొరుకుతుంది.

**హరితహారంలో ఉచితంగా మొక్కల పంపిణీ..**

గత తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా గ్రామీణులకు సీతాఫలం మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో పెంచిన మొక్కల నర్సరీల్లో సీతాఫలం మొక్కలు కూడా పెంచి గ్రామీణులకు అధికారులు అందజేశారు. దీంతో గ్రామాల్లో రాబోయే కాలంలో సీతాఫలం సాగు పెరగనుంది.



**సీతాఫలం ఆరోగ్యఫలం..**

**– డాక్టర్ పోరిక శ్రీకాంత్ నాయక్, ఎంఎస్ జనరల్ సర్జన్ జయశంకర్ భూపాలపల్లి**



సీజనల్‌గా లభించే సీతాఫలాన్ని తినడం వల్ల అనేక లాభాలున్నాయి. ఎలాంటి రసాయనిక మందులు లేకుండా దొరికే ఈ పండు ఆరోగ్యానికి చాలా ఉపయోగపడుతుంది. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చిన్న పిల్లలకు తినిపించడం చాలా మంచిది. ఈ పండును ప్రతి ఒక్కరూ తినవచ్చు. ప్రతి ఇంటా సీతాఫలం మొక్కలు పెంచుకోవాలి.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

# ఎస్‌బీఐలో ఈ అకౌంట్ ఉందా..

- **జీరో బ్యాలెన్స్ ఉన్నా పెనాల్టీ ఉండదు..**
- **ఎన్నో బెనిఫిట్స్!**




నేడు ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా ఉంటుంది. చాలా బ్యాంకులు ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయాల్సిన అవసరం ఉంది. మీరు దీన్ని చేయకపోతే బ్యాంకు దాని కోసం పెనాల్టీని వసూలు చేస్తుంది.
కానీలో ఒక ఖాతా ఉంది. అందులో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ, మీ నుండి ఎటువంటి పెనాల్టీ వసూలు చేయరు. ఈ రకమైన ఖాతాను బ్యాంకింగ్ భాషలో బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా అంటారు. సాధారణ భాషలో ప్రజలు దీనిని జీరో బ్యాలెన్స్ ఖాతా అని కూడా పిలుస్తారు. ఈ ఖాతా ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.
5 పెద్ద ప్రయోజనాలు
ఇతర బ్యాంకు ఖాతాలలో కనీస నిల్వను నిర్వహించనందుకు జరిమానా చెల్లించాలి. కానీ మీరు ఈ ఖాతాలో ఎలాంటి పెనాల్టీ చెల్లించాల్సిన అవసరం లేదు.
– మీరు ఖాతాలో గరిష్ట మొత్తాన్ని ఉంచుకోవచ్చు. దీనికి పరిమితి లేదు.
– ఇందులో ఖాతాదారునికి బ్యాంక్ పాస్‌బుక్, ప్రాథమిక రూపే కమ్ డెబిట్ కార్డ్, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటుంది. అయితే ఉచిత చెక్ బుక్ మాత్రం ఇవ్వడం లేదు.
– జీరో బ్యాలెన్స్ ఖాతాను తెరిచినప్పుడు మీరు సాధారణ పొదుపు ఖాతా వలె ఆధార్ కార్డ్ సహాయంతో డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. బదిలీ చేయవచ్చు. దీనితో పాటు యూపీఐ యాప్ సహాయంతో డబ్బును విత్‌డ్రా చేసుకునే లేదా బదిలీ చేసే సదుపాయం కూడా ఇందులో ఉంది.
– ఇందులో వంటి ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నగదు లావాదేవీలపై ఎలాంటి ఛార్జీ ఉండదు. అలాగే మీరు క్లోజ్డ్ ఖాతాను తెరిస్తే దానికి కూడా మీరు ఎలాంటి ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేదు. మరోవైపు మీరు మీ జీరో బ్యాలెన్స్ ఖాతాను మూసివేస్తే, దీనికి కూడా ఎటువంటి ఛార్జీ ఉండదు.

ఈ ఖాతాను ఎవరు ఓపెన్ చేయవచ్చు
షరతులను నెరవేర్చిన ఎవరైనా ఈ జీరో బ్యాలెన్స్ ఖాతాను తెరవవచ్చు. మీ వద్ద ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వంటి పత్రాలు ఉంటే, మీరు దానిని సులభంగా తెరవవచ్చు. జీరో బ్యాలెన్స్ ఖాతాలో జాయింట్ ఖాతా తెరిచే సదుపాయం కూడా ఉంది. ఇందులో ఖాతాదారులందరూ తమ పత్రాలను సమర్పించాలి. మీకు ఆ బ్యాంకులో వేరే సేవింగ్స్ ఖాతా లేకుంటే మాత్రమే మీరు బ్యాంకులో జీరో బ్యాలెన్స్ ఖాతాను తెరవగలరు. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, మీకు ఇప్పటికే సేవింగ్స్ ఖాతా ఉంటే, మీరు జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతాను కూడా తెరిచి ఉంటే, అంతకు ముందు ఉన్న ఖాతాను 30 రోజుల్లోగా మూసివేయవలసి ఉంటుంది. జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతాదారులు ఒక నెలలో 4 విత్‌డ్రాలను ఉచితంగా లేదా బ్యాంక్ లేదా ఇతర బ్యాంక్ బ్రాంచ్ ఛానెల్ నుండి చేయవచ్చు.

## ప్రత్యేక డిపాజిట్ పథకం యూకో 333ని ప్రారంభించిన యూకో బ్యాంక్

UCO BANK

ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఐన యూకో బ్యాంక్ 333 రోజుల పరిమిత కాలానికి ప్రత్యేక స్థిర డిపాజిట్ పథకం 'యూకో 333'ను ప్రారంభించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పథకం రూ.3 కోట్ల కంటే తక్కువ దేశీయ రిటైల్ టర్మ్ డిపాజిట్లకు వర్తిస్తుందని పేర్కొంది. సాధారణ ఖాతాదారులకు సంవత్సరానికి 7.30 శాతం వడ్డీ రేటు, సీనియర్ సిటిజన్ సిటిజన్స్ కు సంవత్సరానికి 7.55శాతం వడ్డీ రేటుతో ఈ పథకం అధిక వడ్డీ రేటును అందిస్తోందనీ, దీని ద్వారా ఖాతాదారులు తమ పెట్టుబడిపై అధిక రాబడిని పొందవచ్చుననీ వివరించింది. 'యూకో 333' కింద అందించే వడ్డీ రేటు ప్రభుత్వ రంగ బ్యాంకులు అందించే ఉత్తమ రేట్లలో ఒకటి అనీ, బ్యాంక్ తన ప్రస్తుత ఖాతాదారులు మరియు కొత్త ఖాతాదారులు ఈ పథకాన్ని ఉపయోగించుకొని ప్రయోజనం పొందవచ్చునని బ్యాంకు తెలియజేసింది.

# దేశం టాటాకు సెల్యూట్ చేసిన వేళ

- **ఈ డీల్‌కు మంచి గుర్తింపు!**


భారతదేశంలోని అత్యంత గౌరవనీయమైన, వ్యాపారంలో విజయవంతమైన పారిశ్రామికవేత్తలలో రతన్ టాటా. అతను 28 డిసెంబర్ 1937న ముంబైలో జన్మించారు. ఆయన 86 ఏళ్ల వయసులో లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. అతని తండ్రి నావల్ టాటా, తల్లి సునీ టాటా. రతన్ టాటాకు కేవలం 7 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, అతని తల్లిదండ్రులు విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత అతని అమ్మమ్మ నవాజ్‌బాయి టాటా వద్ద పెరిగారు. రతన్ టాటాకు తన అమ్మమ్మ పట్ల గాఢమైన ఆప్యాయత ఉంది. ఆమె రతన్ టాటాను అత్యంత ప్రేమ, శ్రద్ధతో పెంచింది.

**ప్రారంభ చదువులు ముంబైలోనే..**

రతన్ టాటా ప్రాథమిక విద్యాభ్యాసం ముంబైలో జరిగినా, ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. అతను కార్నెల్ విశ్వవిద్యాలయం నుండి ఆర్కిటెక్చర్‌లో పట్టా పొందారు. 1975లో హార్వర్డ్ బిజినెస్ స్కూల్ నుండి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేశారు. ఈ విద్యాభ్యాసం రతన్ టాటాకి మెరుగైన వ్యాపార దృక్పథాన్ని అందించడమే కాకుండా, ప్రపంచంలోని అత్యంత ప్రముఖ వ్యాపారవేత్తలలో ఒకరిగా మారడానికి సహాయపడింది.

**టాటా స్టీల్‌తో కెరీర్ ప్రారంభం:**

రతన్ టాటా తన కెరీర్‌ను టాటా స్టీల్‌లో ట్రైనీగా ప్రారంభించారు. గనులు, బ్లాస్ట్ ఫర్నేస్‌లలో పనిచేశారు. దీంతో రతన్ టాటా ఏ పని చేయడానికి వెనుకాడడని నిరూపించుకున్నారు. ఇది తర్వాత టాటా గ్రూప్‌లోని %చీజూాజూ%, ఎంప్రెస్ మిల్స్ వంటి అనేక ముఖ్యమైన కంపెనీలకు బాధ్యత వహించేలా చేసింది. 1991లో రతన్ టాటా టాటా గ్రూప్‌కు



ఛైర్మన్‌గా నియమితుడయ్యారు. అతని నాయకత్వంలో టాటా గ్రూప్ అనేక పెద్ద విజయాలను సాధించింది.

**ఈ డీల్ టాటాకు గుర్తింపు తెచ్చిందా?**


రతన్ టాటా నాయకత్వంలో టాటా గ్రూప్ అంతర్జాతీయ స్థాయిలో ముందడుగు వేసింది. అతను జాగ్వార్, ల్యాండ్ రోవర్, టెట్లీ టీ, కోరస్ స్టీల్ వంటి కంపెనీలను కొనుగోలు చేశారు. టాటా గ్రూప్‌ను విస్తరించడమే కాకుండా ప్రపంచ వాణిజ్య వేదికపై భారతదేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాయి. రతన్ టాటా అత్యంత ప్రసిద్ధ ప్రాజెక్ట్ 'టాటా నానో'. ఇది 2008లో ప్రారంభించారు. ప్రతి భారతీయ సామాన్యుడు కారును కొనుగోలు చేయాలనే కలను సాకారం చేసేందుకు నానో కారును తీసుకువచ్చారు. ఇది ప్రపంచంలోనే అత్యంత చౌకైన కారు. ఇది మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా తయారు చేశారు.

**దేశం టాటాకు సెల్యూట్ చేసిన వేళ:**

75 ఏళ్ల వయస్సులో రతన్ టాటా టాటా గ్రూప్ ఛైర్మన్ పదవి నుండి పదవీ విరమణ చేయాలని నిర్ణయించుకున్నారు. తదుపరి ఛైర్మన్‌గా సైరస్ మిస్త్రీని నియమించారు. అయితే కొంతకాలం తర్వాత మిస్త్రీని తొలగించి ఈ బాధ్యతను చంద్రశేఖరన్‌కు అప్పగించారు. రతన్ టాటా తన సేవలకు గాను ఎన్నో గౌరవాలు అందుకున్నారు. 2000లో పద్మభూషణ్, 2008లో పద్మవిభూషణ్ అవార్డులు అందుకున్నారు. దేశానికి ఆయన చేసిన ఎనలేని సేవలకు ఈ అవార్డులు వచ్చాయి. రతన్ టాటా విజయవంతమైన పారిశ్రామికవేత్త మాత్రమే కాదు. మానవతావాది కూడా. టాటా ట్రస్ట్ ద్వారా విద్య, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమ రంగంలో ఆయన గణనీయమైన కృషి చేశారు. సమాజానికి సహకరించడంలోనే నిజమైన విజయం దాగి ఉందని ఆయన నమ్మేవారు.

# తక్కువ పెట్టుబడితో ఊహాకందని లాభాలు

- **ఇప్పుడిదే ట్రెండీ బిజినెస్..**



ప్రస్తుతం వ్యాపారం చేయాలనుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు వచ్చే వ్యాపారాలను ప్రారంభించాల నుకుంటున్నారు. ఇందుకోసం రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నారు. మరీ ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో, ఎక్కువ లాభాలు వచ్చే బిజినెస్ కోసం ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. అలాంటి ఓ బెస్ట్ బిజినెస్ ఐడియా **గురించి ఈరోజు తెలుసుకుందాం..**
ప్రస్తుతం చాలా మంది ఇళ్లలో ఇన్‌స్టాంట్ ఇడ్లీ పౌడర్‌ను ఉపయోగిస్తున్నారు. బిజీ లైఫ్ కారణంగా ఇలాంటి ఇడ్లీ పౌడర్లకు భలే డిమాండ్ ఏర్పడుతుంది. మరి ఈ ఇడ్లీ మిక్స్ తయారీని వ్యాపారంగా మార్చుకుంటే భారీగా లాభాలు ఆర్జించవచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ ఇడ్లీ మిక్స్‌ను ఎలా తయారు చేస్తారు.? దీని వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. ఇడ్లీ రవ్వ తయారు చేయడానికి.. పెద్దగా స్థలం అవసరం కూడా లేదు. ఇంట్లో ఒక పెద్ద గది ఉన్నా ఈ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. అలాగే ఈ వ్యాపారం ప్రారంభించడానికి ఇడ్లీ రవ్వ తయారీ మిషన్ అవసరపడుతుంది. మీ బిజినెస్ కెపాసిటీ ఆధారంగా ఈ మిషిన్ సైజ్‌ను ఎంచుకోవచ్చు. ప్రారంభంలో ఉపయోగించే మిషన్ ధర రూ. 50,000గా ఉంటుంది. పెద్ద ఎత్తున వ్యాపారాన్ని ప్రారంభించాలంటే రూ. 5 లక్షల వరకు మిషిన్స్ అందుబాటులో ఉంటాయి. ఇక ఇడ్లీ మిక్స్ తయారీకి కావాల్సిన వాటిలో ప్రధానంగా బియ్యం కావాలి. అలాగే మీ సొంత బ్రాండింగ్‌తో ఇడ్లీ రవ్వను ఉత్పత్తి చేయాలనుకుంటే ఫుడ్ సేఫ్టీ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, లోకల్ మున్సిపల్ పర్మిషన్‌తో పాటు జీఎస్‌టీ అవసరం ఉంటుంది. ఇక ఇడ్లీ రవ్వ తయారీ విషయానికొస్తే. బియ్యాన్ని 8 గంటల పాటు నీటిలో నానబెట్టి ఆ తర్వాత బాగా ఆరబెట్టుకోవాలి. పొడిగా తయారైన బియ్యాన్ని మిషిన్స్‌లో వేసుకోవాలి. మిషిన్‌లో ఉండే బ్లేడ్స్ ఆధారంగా ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వను తయారు చేసుకోవచ్చు. అనంతరం రవ్వను ప్యాక్ చేసి విక్రయించుకోవచ్చు.

# విద్యార్థులు పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**ధర్మారం అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించుకొని నూతన అవకాశాలు సృష్టించుకొని దేశానికి కొత్త ఆవిష్కరణలు అందజేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం ధర్మారం మండలం మల్లాపూర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విశాఖ ట్రస్ట్ ద్వారా కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాలకు 50 బెంచీలు అందజేసే కార్యక్రమంలో వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవసేన, స్టాఫ్ మరియు విద్యార్థులు వంశీకృష్ణ కు ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ దేవసేన అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ తను విద్యార్థి దశలో చదువులో ఎక్కువ శ్రద్ధ కనబరచలేదని కానీ తన తాత స్వర్గీయ వెంకటస్వామి జీవితాన్ని దగ్గర్నుండి చూసిన తర్వాత తాను ఎంతో స్ఫూర్తి పొందానని, తన కంపని ద్వారా నూతన ఆవిష్కరణలు చేసి పేటెంట్ కూడా పొందానని పేర్కొన్నారు. విద్యార్థులు ఎవరూ తమను తాము తక్కువగా భావించవద్దని, గొప్పగా చదువుకుని తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తాత వెంకటస్వామి నెలకొల్పిన విశాఖ ట్రస్ట్ ను మరిన్ని సేవా కార్యక్రమాలతో వివేక్ వెంకటస్వామి మరియు నేను కలిసి తాత స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ దేవసేన పాఠశాలకు ఒక బోర్ వెల్ అవసరముందని కోరగా వెంటనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ట్రస్ట్ ధర్మారం మండల కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్ల నాయక్, బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, నాయకులు పాలకుర్తి రాజేశం గౌడ్, బద్దం అజయ్ పాల్ రెడ్డి, గంధం మహిపాల్, పొన్నవేణి స్వామి, పొన్నం కృష్ణ పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు సుంచు మల్లేశం బద్దం లింగారెడ్డి ఎల్లారెడ్డి స్వర్గం భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి
### -జడ్జి దుర్గం గణేష్




**సుల్తానాబాద్, అక్టోబర్ 19(నినాదం న్యూస్):**
విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నతల క్ష్యాలను సాధించాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు.మండల న్యాయ సేవాదికారాసంస్థఆధ్వర్యంలోశనివారం మం డలంలోని దుబ్బపల్లి నిగమ ఇంజనీరింగ్ కళా శాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ప్రజలకు అవగాహన క ల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ప్రజలకు,ప్రభుత్వానికి వా రధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచే స్తుందని అన్నారు.నేరాలు అదుపు చేయడంలో విద్యార్థులు తమ వంతు బాధ్యత తీసుకోవాల ని సూచించారు. కళాశాలలో ర్యాగింగ్ చేయడం నేరమని అన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ సమాజంలో తమకంటూ మంచి గు ర్తింపు వచ్చేలా విద్యార్థులు లక్ష్యం వైపు పయ నించాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం నిగమ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో జ డ్జి దుర్గం గణేష్ తో పాటు న్యాయవాదులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏ జీపీ ఆవుల లక్ష్మీరాజం,లోక్ అదాలత్ సభ్యులు పబ్బతి లక్ష్మీకాంతరెడ్డి,న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, వోడ్నాల రవీందర్, నిగమ కళా శాల చైర్మన్ గోపాల్ రెడ్డి లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## రహదారి పై కల్వర్టు నిర్మాణాన్ని అడ్డుకున్న రైతులు



**మంథని అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
ముత్తారం మండలం రామకృష్ణాపూర్- సీతంపల్లె ప్రధాన రహదారి పై నిర్మిస్తున్న కల్వర్టును శనివారం రైతులు అడ్డుకున్నారు. కల్వర్టుకు రోడ్డు ఇరువైపులా నాలుగు పైపులు వేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ రెండు పైపులు వేసి మరో రెండు పైపులు వేయకుండా ప్రధాన రహదారిపై ఇటుకలు పేర్చి కడుతుండగా రైతులు గమనించి ఈ పైపులు ఎందుకు వేయడం లేదని అడగగా కాంట్రాక్టర్ సమాధానం దాటవేశారు. దీంతో గ్రామస్తులు కల్వర్టు పనిని నిలుపుదల చేశారు. మరో రెండు పైపులు వేసి కట్టిన కల్వర్టు క్యూరింగ్ లేకుండా నాసిరకంగా నిర్మాణం చేపడుతున్నారని రైతులు మండిపడ్డారు.

## విశ్వకర్మ లబ్దిదారులను
## ఇబ్బందులకు గురి చేస్తున్న బ్యాంకర్లు



**పెద్దపల్లి,అక్టోబర్19(నినాదం న్యూస్):**
తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను సమకూరుస్తోందని అయినప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టకపోవడం పట్ల భారతీయ జనతా పార్టీ దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదానందం మాట్లాడుతూ,ప్రోటోకాల్ ప్రకారం ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ప్రధాని ఫోటో ఉండాలని డిమాండ్ చేశారు.అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆలాగే విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా కులవృత్తుల వారికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని, లబ్దిదారులుగా ఎంపికైన వారిని వివిధ రకాల కారణాలు చెప్పి బ్యాంకుల చుట్టూ తిప్పించుకుంటానరని పల్లె సదానందం ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకర్లు తమతీరును మార్చుకొని లబ్దిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని లేనిపక్షంలో తమ ఆగ్రహసనికి గురికావాల్సి వస్తుందని మండి పడ్డారు.ఈ సమావేశంలో నాయకులు పర్శ సమ్మయ్య, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్,రాజం కొమురయ్య, ములుగురి రాజవీరు, రాజకుమార్, వేల్పుల వెంకటేష్,శ్రీనివాస్ యాదవ్, మొండెద్దుల జగన్,బండ కరుణాకర్, అనిల్ కుమార్,రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**మంథని అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
మంథని మున్సిపల్ పరిధిలోని గౌడ్స్ వాడ, పద్మశాలి వీధి ప్లాట్ లో అక్రమ నిర్మాణాల పై భూకబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ మంథని తహసిల్దార్ మంథని మున్సిపల్ కమిషనర్ కి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఫ్లాట్స్ లలో అక్రమ మార్గంలో ఫ్లాట్లు పొందిన వారిని వెంటనే గుర్తించి వాటిని రద్దు చేసి అర్హులైన నిరు పేదలకు కేటాయించాలని అధికారులను కోరారు. దీనిపై అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే సమగ్ర విచారణ చేపట్టి అక్రమ మార్గంలో ఫ్లాట్లు పొందిన వ్యక్తులను గుర్తించి చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూరయ్యపల్లి గ్రామ మాజీ వార్డ్ మెంబర్ అరల్లి కిరణ్ గౌడ్, విద్యార్థి జేఏసీ నాయకులు బెజ్జంకి డిగంబర్, నాయకులు బూడిద తిరుపతి పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో మోటివేషన్ ప్రోగ్రామ్



**పెద్దపల్లి,అక్టోబర్19(నినాదం న్యూస్):**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో శనివారం సిరి ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సైకాలజిస్ట్,సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ తిరునగరి శ్రీహరి విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీహరి విద్యార్థినీ విద్యార్థులకు పలు ప్రేరణ కలిగించే కథలను చెప్పి,వారిలో స్ఫూర్తిని నింపారు.అలాగే పిల్లలు ఎలాంటి ప్రవర్తన అలవర్చుకోవాలి, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, పెద్దలతో ఎలా ప్రవర్తించాలి,భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే పిల్లలలో ఉండాల్సిన మంచి లక్షణాల గురించి వివరించారు.అనంతరం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ,ఈ కాలంలో పిల్లలంతా సోషల్ మీడియా ప్రభావంతో తమ చదువుని నిర్లక్ష్యం చేస్తూ,తమ ప్రవర్తన, క్రమశిక్షణ లేకుండా తయారవుతున్నారని అన్నారు.ఈ రకమైన మోటివేషన్ క్లాసెస్ నిర్వహించడం వల్ల వారు కొంతనైన మారి,సమాజం గర్వపడే స్థాయికి ఎదగాలనే ఒక ఆశయంతో, ఈ రోజు ప్రముఖ మోటివేటర్ శ్రీహరిచే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.పిల్లలకి అద్భుతమైన విషయాలను చెప్పి,వారిలో మార్పు వచ్చేలా కృషి చేసిన శ్రీహరికి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురికి ప్రభుత్వ కొలువులు





**సిర్పూర్, అక్టోబర్ 19((నినాదం న్యూస్) :**
ప్రభుత్వ ఉద్యోగం అంటే ఒక వరం. అది సాధించాలంటే ఎంతో కృషి చేయాల్సి ఉంటుంది. కష్టపడితే అసాధ్యమంటూ ఏదీ ఉండదని రుజువు చేశారు ఆ కుటుంబ సభ్యులు. కొమరంభీం జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని విజయనగరం గ్రామంలో ఒకే కుటుంబంలో ముగ్గురికి ప్రభుత్వ కొలువలు రావడం పట్ల మండలంలో పెద్ద చర్చ నియాంశమైన అంశంగా మారింది. విజయనగరం గ్రామానికి చెందిన పసల జయరాజ్ ఇద్దరు కుమారులకు, కోడలుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉపాధ్యాయ పోస్టులు రావడం విశేషం. విజయనగరం గ్రామానికి చెందిన పసల జయరాజ్, పుష్ప దంపతులకు ఇద్దరు కుమారులు విశాల్, తేజ. పెద్ద కుమారుని భార్య సౌమ్య కు కూడా ఉపాధ్యాయ పోస్టు వచ్చింది. తండ్రి జయరాజ్ ప్రస్తుతం చింతలమానేపల్లి జడ్పియస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా, ఇన్చార్జి మండల విద్యాధికారిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో తేజకు మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ గా కొమరం జిల్లాలో మొదటి స్థానం లభించింది. కానీ తన అనుకూలతను బట్టి హైదరాబాదు చార్మినార్ జోన్లో మైనారిటీ గురుకుల పాఠశాలలో టీజీటీగా జాయిన్ అయ్యారు. విశాల్ భార్య సౌమ్య యాదాద్రి జిల్లాలో ఎస్జిటి ఉపాధ్యాయురాలు గా నియమితులయ్యారు. చిన్న కుమారుడు తేజ కూడా ఎస్జిటి పోస్టు సాధించి ప్రస్తుతం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం కారెబ్బన ప్రాథమిక పాఠశాలలో చేరారు. కుటుంబ యజమాని పి.జయరాజ్ ఉపాధ్యాయ వృత్తిలో నిజాయితీగా పని చేస్తాడని పేరుంది. ఒకవైపు విధుల్లో నిబద్ధతతో పని చేస్తూ తన కుమారులను కూడా ఉన్నత విద్యపైపు ప్రోత్సహించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామస్తులు, మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకే కుటుంబంలో అందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా రాణించడం ఆదర్శనీయమని పలువులు చర్చించుకోవడం విశేషం.

## అట్టహాసంగా ఎస్‌జిఎఫ్ ఉమ్మడి జిల్లా వాలీబాల్ క్రీడా పోటీలు



**సుల్తానాబాద్,అక్టోబర్ 19 (నినాదం న్యూస్) :**
ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ వాలీబాల్ క్రీడా పోటీ లు శనివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియ ర్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా జరిగా యి. అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీ లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను జిల్లా డివై ఎస్ఓ సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గా జుల లక్ష్మీ రాజమల్లు,ఎస్సై శ్రావణ్ కుమార్ క్రీ డాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రా రంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కరు ఆడడం వలన విజయం సాధ్యం కాదని జట్టు మొత్తం కలిసికట్టుగా రాణిస్తేనే విజయం సాధ్యమవుతుందని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని,గెలుపోటములు సమానంగా తీసుకో వాలని, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు,వాలీ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్త్యాల ర వీందర్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణం ప్ర భుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉమ్మ డి జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వ హించడం సంతోషంగా ఉందని,క్రీడలు ఆడడం వలన ఏకాగ్రత పెరుగుతుందని,క్రీడాకారులు రాణించి జాతీయస్థాయిలో ఆడాలని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖులు బహు మతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో క ళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, పెద్దపల్లి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, కరీంనగ ర్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గిన్నెల క్మణ్, జగిత్యాల వాలీబాల్ అసోసియేషన్ కా ర్యదర్శి కృష్ణారెడ్డి,కరీంనగర్ పేటకార్యదర్శి యూ నిస్ పాషా, పెద్దపల్లి పేట కార్యదర్శి దాసరి రమే ష్,అధ్యక్షుడు సురేందర్,ఫిజికల్ డైరెక్టర్స్ ప్రభా కర్,సతీష్,ప్రసాద్,కుమార్,ప్రణయ్,రూప, ఖా జాబీ,సత్యం,సతీష్, సోమశేఖర్, ప్రవీణ్, కాం గ్రెస్ నాయకులు అబ్బయ్య గౌడ్, మహేందర్, కుమార్ కిషోర్, క్రీడాకారులు తదితరులు పా ల్గొన్నారు.

## మతంపేరుతో
# రాజకీయాలను కాంగ్రెస్ స్వస్తి చెప్పాలి

- హిందూ ఆలయాలపై దాడులు జరిగితే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు..?
- హిందువుల దేవాలయాల జోలికొస్తే ఊరుకోం
- కలెక్టరుకు మెమోరాండం ఇచ్చిన విశ్వహిందూ పరిషత్



**పెద్దపల్లి, అక్టోబర్19(నినాదం న్యూస్):**
తెలంగాణా రాష్ట్రంలో హిందూ దేవాలయాలు,పండుగలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం ఆరోపించారు.హిందూ ఆలయాలపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇస్లామిక్ మతోన్మాద శక్తులు హిందూ దేవాలయాలపై వరుసగా దాడులు చేస్తూ ఆలయాలను,మూల విగ్రహాలను ధ్వంసం చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు అని మండి పడ్డారు. హిందూ పండుగలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారన్నారు. దేవాలయాలపై,హిందూ విశ్వాసాలపై జరుగుతున్న దాడులపై యావత్ హిందూ సమాజం ఆక్రోశిస్తోందన్నారు. ప్రణాళికాబద్ధంగా ఇస్లామిక్ మతోన్మాదులు దాడులు జరుపుతుంటే తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం స్పందించకపోవడం శోచనీయమన్నారు.హిందువుల విశ్వాసాలను గౌరవించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.దాడి జరిగిన ప్రతిసారి పిచ్చివాళ్ళు చేసిన చర్యగా పోలీసులు తప్పుడు కథలు చెప్పడం హేయమైన చర్యగా అభివర్ణించారు.తీవ్రవాద చర్యలను పరోక్షంగా కప్పిపుచ్చుతూ వాళ్ళను మరిన్ని దాడులకు ప్రేరేపించేవిధంగా ఉనాయని సత్యం ఆరోపించారు. దాడులపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని, దేవాలయాల వద్ద పోలీస్ పికెటింగులు ఏర్పాటు చేయాలని,కోచింగ్ సెంటర్లు, పర్సనాలిటి డెవలపమెంట్ పేరుతో రాష్ట్రంలో నిషేదిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. మజీదులు, మదర్సాలలో అనుమానిత వ్యక్తులను అరెస్టు చేయాలని, అక్రమంగా చొరబడ్డ రొహింగియా, బంగ్లాదేశీ ముస్లీంలను వెంటనే తిరిగి పంపించివేయాలని మెమోరాండంలో కోరారు.ఈ కార్యక్రమంలో ప్రఖండ అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్,ఆసరి రమేష్ టాగూర్ తారా,బొమ్మకంటి రవి, సంగెం రాజేందర్, అంజి,జంగ మురళిమోహన్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభ్యున్నతే మా లక్ష్యం
### -మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి



**మంథని టౌన్ అక్టోబర్ 19 (నినాదం న్యూస్) :**
మహిళల ఆర్థికాభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని ఆమె అన్నారు. శనివారం మంథని పట్టణంలోఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్.హెచ్.జి బ్యాంకు లింకేజీ ద్వారా 15 లక్షల రూపాయలుమంజూరయ్యాయన్నారు.బిస్మిల్లా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గ్రూప్ యూనిట్ స్టిచ్చింగ్ సెంటర్ మరియు 4వ వార్డు లోని మండి ఇండివిజువల్ యూనిట్ బిర్యానీ సెంటర్ ని వైస్ చైర్మన్ సీపతిబానయ్య,స్థానిక కౌన్సిలర్ వీకే.రవి తో కలిసి చైర్ పర్సన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మరియు మెప్మా సభ్యులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఎమ్మెల్యే పిఎ ఫేస్ బుక్ హ్యాకింగ్



**బెల్లంపల్లి అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిఎ గడ్డం ప్రసాద్ ఫేస్ బుక్ ఖాతాను కొంతమంది గుర్తుతెలియని హ్యాకర్ లు హాక్ చేసినట్లు ఆయన తెలిపారు.ఆయన ఖాతా నుండి డబ్బులు కావాలంటు తెలిసిన వాళ్ల కు ఇతరులకు సందేశాలు వెళ్లాయి. అనుమానం వచ్చిన వారంతా ఆయనకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.దీంతో అప్రమత్తమైన ప్రసాద్ తన ఫేస్ బుక్ ఖాతా హ్యాక్ అయిందని,ఎవరు కూడా ఏ విధంగా డబ్బులు చెల్లించకూడదని సామాజిక మాధ్యమాల్లో సోషల్ మీడియా ద్వారా అందిరికీ సమాచారం అందించారు.

## 28 వరకు డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంపు




**బెల్లంపల్లి అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదు వుతున్న విద్యార్థినీ విద్యార్థులు 1,3,5వ సెమిస్టర్ల రెగ్యులర్,బ్యాక్ లాగ్ పరీక్ష ఫీజులను చెల్లించ డానికి గడువు ఈనెల 28వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఫీజు గడువు చెల్లింపు తేదీలను పొడిగించారని పేర్కొన్నారు.పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 28వరకు ఆన్ లైన్ లో చెల్లించవచ్చని తెలిపారు.కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న,విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని బ్యాక్ లాగ్ పరీక్షలు రాయాలనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బిఎ, బికాం,బిఎస్సి కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ విషయమై కళాశాల కార్యాలయంలో పనిదినాల్లో పనివేళల్లో సంప్రదించాలని ఆయన కోరారు.ఫీజులు చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలను కళాశాల కార్యాలయంలో అందజేయాలని ప్రిన్సిపల్ కోరారు.

## దళిత సంఘాల ఐక్యవేదిక
## ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



**బెల్లంపల్లి అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**
దళిత గిరిజనుల అభివృద్ధికై మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి స్ఫూర్తితో అక్టోబర్ 23నుండి నవంబర్ 8వరకు బెల్లంపల్లి పట్టణంలో భరోసా బాట నిర్వహించనున్నట్లు తెలంగాణ దళిత సంఘాల ఐక్యవే దిక నాయకులు తెలిపారు.ఈ మేరకు శనివారం గొడవప్రతులను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతు బెల్లంపల్లి పట్టణంలోని బస్తీవాడలలో నివసిస్తున్న దళిత,గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం,నిరుద్యోగ యువతి,యువకులకు సంక్షేమ పథకాలతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని కోరారు.పట్టణ బస్తీ భరోసా బాట కార్యక్రమం ద్వారా వార్డులలో ఉన్న సమస్యలను గుర్తించి బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్,ప్రభుత్వ అధికారులకు సర్వే చేసి నివేదికను తెలియపరచి సమస్యలు పరిష్కారం చేసే విధంగా పట్టణ బస్తీ భరోసా బాట కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలి

## గడువు తేదీ లోగా సిఎంఆర్ పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల, అక్టోబర్ 19(నినాదం న్యూస్):** కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో ఖరీఫ్ 2024-25 సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు, ఖరీఫ్, రబీ 2023-24 సీజన్‌కి సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం సిఎంఆర్ డెలివరి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు రెండు రోజుల్లో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాలలో కావలిసిన అన్నీ వసతులు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులని ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేకంగా సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కొరకు ఏర్పాటు చేసిన 63 కొనుగోలు కేంద్రాలకి ప్రత్యేకంగా వ్యవసాయ విస్తరణ అధికారులని ఏఈఓ ట్యాగింగ్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులని ఆదేశించారు. సన్నరకం వరి ధాన్యం గుర్తించుటకు డయల్ కాలిపర్ డివైస్ ని వీలైనంత తొందరగా తెప్పించాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ఖరీఫ్ , రబి 2023-24 సీజన్ కి సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సిఎంఆర్) అక్టోబర్ 31, 2024 లోగా ఎఫ్సిఐ కి డెలివరి చేయాలని ఆదేశించారు. సిఎంఆర్ డంపింగ్, పాసింగ్ లో ఎలాంటి జాప్యం లేకుండా తగినన్ని రైల్ వాగన్స్ సమకూర్చుకొని, తగినంత స్టోరేజ్ స్పేస్ సమకూర్చుకోవాలని, ఈ విషయంలో గడువు తేదీలోగా సిఎంఆర్ పూర్తి అయ్యేవిధంగా ఎఫిసిఐ అధికారులు అన్నీ విధాలుగా సహకరించాలని తెలిపారు. త్వరితగతిన గడువులోగా సిఎంఆర్ డెలివరీ పూర్తి చేసి, తదుపరి ఖరీఫ్ 2024-25 సీజన్కు సంబంధించి ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యం దిగుమతికి సిద్ధంగా ఉండాలని రైస్ మిల్లర్లకి ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. రాంబాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్. జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నినాదం క్లిక్ క్లిక్...




వారం రోజుల నుంచి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రతి గంట, గంటకు మధ్య విచిత్ర సంఘటనలు జరుగుతున్నాయి. కాసేపు ఎండ, మరి కాసేపు వాన చినుకులు. దీనికి తోడు ఆకాశంలో రకరకాల మబ్బులు కనువిందు చేస్తున్నాయి. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాంపూర్ వద్ద పచ్చని పొలాలపై వెండిమబ్బులు కనువిందు చేస్తున్న దృశ్యాన్ని " కెమెరా" క్లిక్ మనిపించింది..

**- అజ్మీరా డాకు నాయక్**
**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, నినాదం న్యూస్**

# దళిత ప్రొఫెసర్‌కు వైస్ చాన్సలర్‌గా అవకాశం

**ఫలించిన దళితుల సుదీర్ఘ నిరీక్షణ**

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):** ఎట్టకేలకు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ప్రొఫెసర్ ఎం కుమార్ వైస్ ఛాన్స లర్ నియామకం కావడం సంతోషకర పరిణామమని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ లోని సీఎల్పీ సమావేశ మందిరంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆయవ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,107 సంవత్సరాల చరిత్రలో దళితులు నోచుకోలేని వీసీ పదవి ఇప్పుడు దక్కిందని,దీంతో దళితుల సుదీర్ఘ నిరీక్షణ ఫలించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తొమ్మిది విశ్వవిద్యాలయాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదంతో ప్రభుత్వం వైస్ చాన్సలర్లను నియమించిందని, అందులో ఓయూ ఇంజినీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజినీరింగ్‌లో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎం.కుమార్ వీసీగా నియామకం కావడం హర్షనీయమని, ఇది దళిత జాతికి దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. కుమార్ నియామకంతో మాదిగ లకు ఇచ్చిన మాట ను సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారని ఆయన తెలిపారు. వర్గీకరణకు అనుగుణంగానే వీసీగా కుమార్ నియాకమం జరిగినట్టుగా భావిస్తున్నామని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. వీసీ ల నియామకం లో ప్రాధాన్యత ఇచ్చి దళితులపైన అభిమానాన్ని,చిత్తశుద్ధిని సీఎం రేవంత్ రెడ్డి చాటుకున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే వీసీలుగా నియామకమైన వారు సైతం అపార అనుభవం ఉన్నవారేనన్నారు. వీసీల నియామకానికి ఆమోదం తెలిపిన రాష్ట్ర గవర్నర్ కు, నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

## జగిత్యాల ఆర్డీవో మధుసూదన్



**జగిత్యాల, అక్టోబర్ 19(నినాదం న్యూస్):** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పో షణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని,జైలు శిక్ష,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళను, కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో కోడిమ్యాల మండలం తిప్పాయపల్లె గ్రామానికి చెందిన జెట్టి పెద్ద నర్సయ్య,గొల్లపల్లి మండలం ధట్నూర్‌నికి చెందిన దుంపటి రామవ్వల ఫిర్యాదులపై ఆర్డీవో విచారణలు జరిపారు.తమ కుమారులనుంచి పోషణ,వైద్య ఖర్చులు,ఆస్తులు తిరిగి ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవోకు వినిపిం చారు. కొడుకులు, కోడళ్ళకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల,కొడుకుల,కోడళ్ల,కూతుర్ల, మనుమల వాంగ్మూలంలను విని సాక్ష్యాధారాలను పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరుకానివారికి ,తీర్పులు పాటించనివారికి 6నెలల వరకు జైలు శిక్షతోపాటు జరిమాన విధించే వీలుందని కొడుకులను, కోడళ్లను, కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదం డ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవోఆదేశించారు.ఈ విచా రణలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్య క్షుడు హరి అశోక్ కుమార్,కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టివిశ్వనా థం, వెల్ముల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకులు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య తదితరులున్నారు.

## రెడ్డి ఐక్యవేదిక జిల్లా నూతన కార్యవర్గం

**రెడ్డి ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి**



**మల్లాపూర్, అక్టోబర్ 19 (నినాదం న్యూస్):**రెడ్డి ఐక్యవేదిక జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు జిల్లా కేంద్రంలోనిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల భూమ రెడ్డి అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించగా నూతన అధ్యక్షునిగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా బద్దం శ్రీనివాస్‌రెడ్డిని యువజన విభాగం అధ్యక్షుడిగా మేడారపు సతీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పలువురు మాట్లాడుతూ రెడ్డి ఐక్య వేదిక రాష్ట్రస్థాయిలో బలమైన వేదికను రెడ్డి హక్కుల కోసం పోరాడుతున్నది రెడ్డి ఐక్యవేదిక అని,రెడ్డిల ఐక్యత కోసం నూతన కార్యవర్గం ఎల్లవేళలా కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సుమన్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, ఐక్యవేదిక నాయకులు రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నినాదం కథనానికి స్పందన

# పిచ్చి మొక్కలు తొలగింపు

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో నెలకొన్న అశుభ్రతను అధికారులు తొలగించారు. నినాదంలో 'అధికారులకేమీ పట్టదేమో' ప్రచురితమైన కథనానికి మార్కెట్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు.

**పెద్దపల్లి ప్రతినిధి, (నినాదం)**






## కాస్ట్ కౌచింగ్ అంతా దుష్ప్రచారమే

**తెలుగు పరిశ్రమపై అనన్య నాగళ్ల**

అచ్చ తెలుగమ్మాయి హీరోయిన్ అనన్య నాగళ్ల త్వరలో పొట్టేల్ అనే రూరల్ పిరియాడిక్ డ్రామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. దీపావళికి ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర యూనిట్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కాస్టింగ్ కౌచ్ పై షాకింగ్ ప్రశ్నలు వేయగా నటి అనన్య కూడా అదే రేంజ్‌లో జవాబు ఇచ్చి ఔరా అనిపించింది. తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలోకి రావాలంటే భయపడతారు.. అవకాశాలు ఇవ్వాలంటే కమిట్మెంట్ అడుగుతారని టాక్ ఉంది కదా మీకు ఇలాంటి అనుభవం ఎదురైందా అని ఓ మహిళా విలేకరి అనన్య కు ప్రశ్న వేసింది. దానికి ఆమె మీరు తెలుసుకోకుండా వంద శాతం ఉంటుందని ఎలా అడుగుతున్నారని జవాబిచ్చింది. మీరు చేసే అగ్రిమెంట్స్‌లో కూడా ఉంటుందట కదా, మా ఫ్రెండ్సే చెప్పారు అని మరో క్వశ్చన్ వేయగా ఈ వందశాతం తప్పు అని అనన్య సమాధానమిచ్చింది. అవకాశం రావడం కంటే ముందే కమిట్మెంట్ అనేది టాలీవుడ్‌లో లేదని, ఎక్కడైనా పాజిటివ్, నెగెటివ్ అనేది సమానంగా ఉంటాయని మీరు ఎక్స్ పీరియన్స్ చేయకుండా అలా ఎలా అడుగుతున్నారంటూ అనన్య ఆన్సర్ ఇచ్చింది. అంతేగాక నటిగా నేను చెబుతున్నా క్యాస్టింగ్ కౌచ్ పరిస్థితులైతే ఇండస్ట్రీలో లేవని తెలిపారు. నేను ఆ ఫీల్డ్ లోనే ఉన్నా. మీరు అనుకున్నది ఇక్కడ లేదని అనన్య గట్టిగా బదులిచ్చింది. అక్కడ అనన్య సమాధానాలు విన్న చాలామంది అనన్య ధైర్యాన్ని, బయ పడకుంగా చెప్పిన విధానాన్ని చాలామంది మెచ్చుకోవడమే కాక చప్పట్లతో ప్రశంసించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

సినిమా నినాదం

**రజనీ సార్ సూచనను**

# పట్టించుకోలే..

## మనసులో మాట బయటపెట్టిన రాహుల్ సిప్లిగంజ్



'నాటునాటు'తో ఆస్కార్ స్టేజ్‌పై ప్రదర్శన ఇచ్చి.. ఎంతోమంది అభిమానాన్ని చూరగొన్న తెలుగు గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ తాజాగా ఆయన ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో పలు విశేషాలు పంచుకున్నారు. ముఖ్యంగా రజనీకాంత్‌తో దిగిన ఓ ఫొటో వైరల్‌గా మారడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జీవితంలో తాను చేసిన తప్పు అదేనని.. అందుకు ఎంతో బాధపడుతున్నానని చెప్పారు. 'రంగమార్తాండ' సినిమా షూట్ వల్ల ప్రకాశ్‌రాజ్, రమ్యకృష్ణతో నాకు అనుబంధం ఏర్పడింది. ఆ సినిమా షూట్‌లో ఉన్నప్పుడు.. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని అని ప్రకాశ్‌రాజ్‌కు తెలిసింది. దాంతో ఆయన నన్ను పిలిచి.. రేపు తాను రజనీకాంత్ సినిమా షూట్‌కు వెళ్తున్నట్లు చెప్పారు. నన్ను కూడా రమ్మన్నారు. అలా, 'అన్నాత్తే' షూట్‌కు వెళ్లా. రజనీ సర్‌కు నన్ను పరిచయం చేశారు. వెంటనే కాళ్లకు నమస్కారం చేశా. అయితే అప్పుడు ఆయన మూవీ కాస్ట్యూమ్స్ (సినిమాలో కనిపించే లుక్)తో ఉన్నారు. నా ఇష్టాన్ని గమనించి ఫొటో దిగారు. సినిమాకు సంబంధించి తన లుక్ ఇంకా రిలీజ్ చేయలేదని.. కాబట్టి, సినిమా రిలీజ్ అయ్యే వరకూ ఆ ఫొటో ఎక్కడా షేర్ చేయొద్దని చెప్పారు. దాదాపు 10 రోజులు గడిచిపోయాయి. ఆనందం తట్టుకోలేక ఒకరోజు దాన్ని సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేశా. అది కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది. హీరో లుక్ బయటకు రావడంతో నిర్మాణ సంస్థ కంగారు పడింది. నాకు తెలిసి జీవితంలో నేను చేసిన పెద్ద తప్పు అదే. ఒక అభిమానిగా ఇప్పటికీ బాధపడుతుంటా. ఆ తర్వాత దానిని డిలీట్ కూడా చేసేశా' అని రాహుల్ సిప్లిగంజ్ తెలిపారు. కథానాయికల్లో దీపికా పదుకొణె అంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. 'ఆస్కార్' వేదిక మీద ఆమె తమని పరిచయం చేసినప్పుడు.. తాను ఎంతో ఆనందించానని అన్నారు.

# మేజర్ ముకుంద్ వరదరాజన్ బయోపిక్

## అమరన్ మూవీలో శికార్తికేయన్, సాయపల్లవి జంట



శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం 'అమరన్' రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా చెన్నై వేదికగా దీని ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సాయిపల్లవిని శివకార్తికేయన్ ప్రశంసించారు.'మేజర్ ముకుంద్ వరదరాజన్ గురించి మొదట వార్తల్లో విన్నా. రాజ్ కుమార్ ఈ కథను వివరించినప్పుడు భావోద్వేగానికి గురయ్యా. ముకుంద్ గొప్ప లీడర్. కశ్మీర్‌లో 100రోజుల పాటు యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించాం. రాత్రిపూట కావడంతో చలి ఎక్కువగా ఉండేది. ఈ చిత్రం క్లైమాక్స్ అందరినీ కంటతడి పెట్టిస్తుంది. ముకుంద్ అందమైన జీవితాన్ని, ఆయన కుటుంబాన్ని అందరూ గౌరవించేలా దీన్ని తీర్చిదిద్దాం. ఈ సినిమా కోసం ఆయన కుటుంబాన్ని సంప్రదించినప్పుడు తమిళ హీరోతోనే తీయాలని వాళ్లు కోరారు. ముకుంద్‌కు తమిళ పరిశ్రమ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. నేను ఓ టీవీ ఛానల్‌లో వర్క్ చేస్తున్నప్పుడు సాయిపల్లవిని మొదటిసారి కలిశాను. నేను వ్యాఖ్యతగా వ్యవహరించిన ఓ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఇండస్ట్రీలో ఆమె పేరే ఒక బ్రాండ్. 'ప్రేమమ్'లో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయా. ఫోన్ చేసి ప్రశంసించా. ఆమె వెంటనే 'థ్యాంక్యూ అన్నా' అని చెప్పింది. నన్ను అన్నా అని పిలిచినందుకు అప్పుడు చాలా ఫీలయ్యాను. ఆమె గొప్ప నటి' అని అన్నారు. 'ఈ సినిమా దేశమంతా గర్వపడుతుంది. ఇటీవల కమల్‌హాసన్ ఈ చిత్రం చూసి భావోద్వేగానికి గురయ్యారు. టిష్యూలు దగ్గర పెట్టుకొని దీన్ని చూశారు' అని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. మణిరత్నం మాట్లాడుతూ..'ముకుంద్ లాంటి గొప్ప వ్యక్తుల గురించి అందరూ తెలుసుకోవాలి. నేను సాయి పల్లవికి పెద్ద అభిమానిని. భవిష్యత్తులో ఆమెతో కలిసి వర్క్ చేయాలని కోరుకుంటున్నా' అని చెప్పారు. శివకార్తికేయన్ ఈ సినిమాకు సరైన ఎంపికని సాయి పల్లవి అన్నారు.

# ప్రీ ఇండిపెండెన్స్ స్టోరీగా ఫౌజీ

ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా నటిస్తున్నాడు. అందుకే ఈ టైటిల్ పెడితే బాగుంటుందని చిత్రబృందం భావిస్తోందట. ప్రస్తుతానికి ఇదే ఈ సినిమా వర్కింగ్ టైటిల్. దీనికంటే మంచి టైటిల్ ఆలోచన వస్తే.. దాన్నే ఫిక్స్ చేస్తారట. లేదా 'ఫౌజీ' టైటిల్‌నే ఖరారు చేస్తారట. 1947 కంటే ముందు సాగే కథ ఇది. ప్రభాస్ బ్రిటీష్ సైన్యంలో ఓ సోల్జర్‌గా కనిపించనున్నాడు. అయితే ఇప్పటికే వరుసగా మూడు, నాలుగు సినిమాల షూటింగ్స్ తో ప్రభాస్ బిజీబిజీగా గడుపుతున్నారు. మరోవైపు ఫౌజి సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవడంతో ఈ సినిమా నుంచి ఓ అప్డేట్ అందింది. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఆ ట్రీట్ రివీల్ చేయబోతున్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్', 'ఫౌజి', 'సలార్ 2', 'కల్కి 2', 'స్పిరిట్' సినిమాల్లో నటిస్తున్నారు. మొదటగా వచ్చే ఏడాది సమ్మర్‌లో రిలీజ్ కానున్న మారుతీ చిత్రం 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీబిజీగా గడుపుతున్నాడు. ఈ క్రమంలోనే మొదలుపెట్టిన హను రాఘవపూడి 'ఫౌజి' సినిమా షూటింగ్ కూడా ప్రారంభమైంది. అయితే ప్రస్తుతం ప్రభాస్ డేట్స్ లేకపోవడంతో డైరెక్టర్ మొదటి షెడ్యూల్‌లో ఇతర సీన్స్ చిత్రీకరిస్తున్నారు. అయితే ఈ నెల 23న బర్త్ డే అనంతరం ప్రభాస్ ఫౌజి షూటింగ్‌లోకి ఎంటర్ కానున్నడని సమాచారం. అలాగే 2, 3 వారాలు ఫౌజి సినిమాకే కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోవైపు ప్రభాస్ అభిమానులకు భారీ ట్రీట్ ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 23న కొత్త సినిమాల అప్‌డేట్‌లతోపాటు ఆయన గత చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించడానికి మేకర్స్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ నటించిన అరడజనకు పైగా సినిమాలు రీ రిలీజ్ చేయనున్నారు. మిస్టర్ పర్ఫెక్ట్, మిర్చి, ఛత్రపతి, ఈశ్వర్, రెబల్, సలార్ చిత్రాలు రిలీజ్ కానున్నాయి.





Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741